మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 108 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 15 ఏప్రిల్ 2025 | వెల : 2-00


## మళ్లీ అంబేడ్కర్
# విదేశీ విద్య



- ఎస్సీల పిల్లలకు అత్యున్నత విద్యే లక్ష్యం
- పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తా
- రాజకీయమంటే మభ్యపెట్టడంకాదు..
- దారి చూపడమని పది నెలల్లో చూపాం
- ఒక్క కుటుంబాన్నైనా నాడు బాగు చేశారా?
- ఇంకా కుటుంబాలను నాశనం చేశారు
- వైసీపీ నాయకులపై చంద్రబాబు ధ్వజం
- పొన్నెకల్లులో 369 కుటుంబాల దత్తత



## తిరుమలను
# భ్రష్టుపట్టించారు

- గోవుల మరణాలను దాచేశారు.. జీవాలకు పురుగుల దాణా పెట్టారు
- టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారు.. విజిలెన్స్ అధికారులను రానివ్వలేదు
- నెయ్యి సహా పాలనూ కల్తీ చేసేశారు..సేంద్రియ ఉత్పత్తుల్లో దండుకున్నారు
- ఐటీ విభాగాన్ని దళారులకు ఇచ్చేశారు.. అర్హతలేని వ్యక్తికి జీఎం పదవి
- నాటి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.. ప్రస్తుతం గోవుల మరణాలను తగ్గిస్తున్నాం..
- ఫార్ములా 'హెచ్‌ఎన్' పౌడర్ వాడుతున్నాం.. వాస్తవాలను భూమన వక్రీకరిస్తున్నారు
- టీటీడీ ఈవో శ్యామలరావు మండిపాటు



## ఉపప్రధానిగా
# నితీశ్ కుమార్

- ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివన్న అశ్విని కుమార్ చౌబే
- సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్య
- ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వ్యాఖ్య

## లిక్కర్ స్కామ్‌లో
# 'సిట్' దూకుడు

**స్వర్ణసాగరం అమరావతి :**

(సిట్) ఉచ్చు బిగిస్తోంది. ఈ క్రమంలో దూకుడు పెంచిన సిట్.. ఈ స్కామ్‌లో కింగ్ పిన్‌గా భావిస్తున్న జగన్ బంధువు.. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి(రాజ్ కసిరెడ్డి) కోసం విస్తృతంగా గాలిస్తోంది. ఈ కేసులో తవ్వేకొద్దీ సంచలన విషయాలు బయటపడుతున్నాయి. గత ప్రభుత్వంలో మద్యం కుంభకోణంలో కోట్లాది రూపాయలు వసూలు చేసిన రాజ్ కసిరెడ్డి ఆ సొమ్మును సినిమాలు, ఆస్పత్రుల్లో పెట్టుబడులుగా పెట్టినట్టు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిర్ధారించారు. ఆయన అక్రమాలపై సిట్ అధికారులు మరింతగా కూపీ లాగుతున్నారు. లిక్కర్ స్కామ్ వెలికితీసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ విచారణకు హాజరుకాకుండా ఆయన తప్పించుకుంటున్నారు. సిట్ అధికారులు దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సోమవారం హైదరాబాద్‌లోని రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఆయన ఇళ్లు, కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. అదేవిధంగా కసిరెడ్డి బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ మొత్తం 15 చోట్ల సోదాలు చేసినట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లోని ఏక్తా హైట్స్‌లో సోదాలు నిర్వహించారు. కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న రాయదుర్గంలోని అరేటి ఆస్పత్రిలో, అలాగే ఆయన అత్త ఇంట్లో సోదాలు





చేసినట్టు సమాచారం. కసిరెడ్డి సన్నిహితుడు అవినాశ్ రెడ్డి ఇల్లు, శంకర్‌పల్లి మహారాజ్‌పేటలో అనినాశ్‌రెడ్డి అత్త ఇల్లు, రంగారెడ్డి జిల్లా శ్రీశ్రీ అపార్ట్‌మెంట్స్, మంచిరేవులలో కసిరెడ్డి సన్నిహితుడు ఉపేంద్ర రెడ్డి ఇంట్లో కూడా సోదాలు చేసినట్టు తెలిసింది. మంగళవారం కూడా సిట్ అధికారులు సోదాలు కొనసాగించనున్నారు.



## హమ్మయ్య.. చెన్నై గెలిచింది..

- సత్తా చాటిన బౌలర్లు
- ఆదుకున్న దూబే, ధోనీ
- 5 వికెట్ల తేడాతో లఖ్‌నవూ ఓటమి

**స్వర్ణసాగరం లఖ్‌నవూ:**

ఒకటా.. రెండా.. వరుసగా ఐదు ఓటములతో నిరుత్సాహపర్చిన చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు విజయం రుచి చూసింది. సీజన్‌లో తొలిసారిగా బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబర్చగా.. అటు బ్యాటింగ్‌లో శివమ్ దూబే (43 నాటౌట్) నిలకడ, ఎంఎస్ ధోనీ (11 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 26 నాటౌట్) మెరుపు ఆటతీరుతో చివరి ఓవర్‌లో చెన్నై గట్టెక్కింది. మరోవైపు హ్యాట్రిక్ విజయాల జోష్‌లో ఉన్న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ 5 వికెట్ల తేడాతో ఓడాల్సి వచ్చింది. ఇక మూడేళ్లగా చెన్నై జట్టుతోనే ఉంటున్న ఆంధ్ర క్రికెటర్ షేక్ రషీద్ (19 బంతుల్లో 6 ఫోర్లతో 27) అరంగేట్రంలోనే రాణించాడు. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులు చేసింది.

-మిగతా2లో

## ప్రతి పౌరుడికీ సమాన హక్కులు




- అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం: పవన్

**స్వర్ణసాగరం అమరావతి**

ప్రపంచంలోకెల్లా భారతదేశ రాజ్యాంగం అత్యుత్తమమైనదని.. కుల, మత, జాతి, లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి పౌరుడికీ సమాన హక్కులు కల్పించేలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఈ రాజ్యాంగాన్ని రచించారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయునికి అంజలి ఘటించారు. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనకబాటుతనానికి కారణమని గ్రహించిన అంబేడ్కర్.. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన చేశారన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అంబేడ్కర్ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. సీఎం

# తెలంగాణలో అడవులపైకి బుల్డోజర్లు

- వన్యప్రాణులను ప్రమాదంలో పడేయడం,
- పర్యావరణ విధ్వంసమే కాంగ్రెస్ శైలి
- కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై
- పరోక్షంగా ప్రధాని మోదీ ఆరోపణలు
- ముస్లింలపై మీకంత ప్రేమ ఉంటే
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని చేయండి
- వక్ఫ్ చట్టంతో పేద ముస్లింలకు లబ్ధి
- 2013 నాటి యూపీఏ చట్టంతో
- భూమాఫియాకే లాభమని స్పష్టీకరణ

**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**



దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం తీరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తప్పుపట్టారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి, అడవులపై బుల్డోజర్లను నడిపిస్తోందని ఆరోపించారు. ప్రకృతికి నష్టం చేస్తోందని విమర్శించారు. ప్రధాని మోదీ సోమవారం హరియాణాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా యమునానగర్‌లో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. "తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయింది. అదే సమయంలో అడవులపైకి బుల్డోజర్లను నడపడంలో బిజీగా ఉంది. పర్యావరణాన్ని దెబ్బతీయడం.. వన్యప్రాణులను ప్రమాదంలో పడేయడం..అదే కాంగ్రెస్ పనితీరు. మేం చెత్త నుంచి విద్యుత్ తయారు చేస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం అడవులను నాశనం చేస్తోంది.." అని మోదీ వ్యాఖ్యానించారు.

- మిగతా2లో

మా బలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2010/1596
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మళ్లీ అంబేడ్కర్ విదేశీ విద్య

-మొదటిపేజీ తరువాయి

**గుంటూరు :**

"మీ జీవితంలో కనీసం ఒక్క కుటుంబాన్నైనా బాగుచేశారా? ఇంకా చెప్పాలంటే కుటుంబాలను నాశనం చేశారు. అలాంటి మీరా రాజకీయాల గురించి మాట్లాడేది?" అంటూ వైసీపీ నేతలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ప్రబోధించిన 'పే బ్యాక్ టూ ద సొసైటీ' స్ఫూర్తితోనే పీ4 కార్యక్రమం రాష్ట్రంలో ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ విద్యార్థులు విదేశాల్లో చదవాలన్న కలను మళ్లీ నిజం చేస్తామని, అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను తిరిగి ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.102 కోట్లు విలువచేసే అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 369 బంగారు కుటుంబాలను (నిరుపేద కుటుంబాలను) ఆయన మార్గదర్శులుగా ముందుకు వచ్చిన ప్రముఖులకు దత్తత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొలుత ఆయన అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా విదేశాల్లో చదువుకుని ఉన్నత ఉద్యోగాలు పొందిన అనిల్, కొరివి రత్నలతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వీరిలో రత్నలత ఆస్ట్రేలియాలో నెట్‌వర్క్ ఇంజనీర్‌గా, అనిల్ కెనడాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు.

"గతంలో జన్మభూమి కార్యక్రమానికి నేను పిలుపునిచ్చిన సమయంలో విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎందరో రాష్ట్రంలో స్కూళ్లు కట్టించారు. ఆ విద్యావకాశాలను అందుకుని అనిల్, రత్నలత వంటి అనేక మంది జీవితాలు మార్చుకున్నారు. మనం ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల చొప్పున వారి చదువులకు సహాయం చేశాం. వారు ఇప్పుడు ఏడాదికి రూ.60 లక్షలు చొప్పున సంపాదిస్తున్నారు. ఒకటి, రెండు కుటుంబాలను వారు కూడా దత్తత తీసుకోవడం బాగుంటుంది" అని చంద్రబాబు సూచించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**అర్థం చేసుకుంటే బంగారు భవిష్యత్తు**

"పేదరికం లేని సమాజానికి శ్రీకారం చుట్టా. ఆ సంకల్పాన్ని సాధించి తీరుతా. అర్థం చేసుకుంటే అందరికీ బంగారు భవిష్యత్తే.. 2004, 2019లాగా ఆలోచిస్తే..నాకు వైకుంఠపాళే. మళ్లీ మొదటికి వస్తుంది. తిరిగి పునర్నిర్మించుకోవాలి. 2019-24 మధ్య కాలాన్ని చూశారు. అంతటి అరాచకాన్ని ఎప్పుడూ చూసి ఉండరు. ఇప్పుడు తిరిగి రాజధానిని ప్రపంచం మొత్తం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి, రాజ్యాంగ నిర్మాత, హక్కుల ప్రదాత అయిన అంబేడ్కర్ జయంతి రోజున పీ-4 కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది. అణగారిన, పేద




కుటుంబంలో పుట్టిన అంబేడ్కర్ చదువుకోవడానికి బరోడా మహారాజు సహాయం చేశారు. ఆ విధంగా సహాయం చేయబట్టే బరోడా మహారాజు చరిత్రలో నిలిచిపోయారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌ను బ్రాహ్మణ కుటుంబం ఆదుకోబట్టే ఆయన అంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నారు. పేదరికం లేని సమాజ సమాజ సాధన కోసం నేను సంకల్పం తీసుకున్నాను. అదే పీ-4 కార్యక్రమం."

**ఎస్సీల పిల్లలకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు**

"గత ప్రభుత్వంలో పాలకులు అమరావతిని చంపేశారు. కులం, మతం, ప్రాంతాల వారీగా వైషమ్యాలు రగిల్చిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో అమరావతిని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం. అమరావతికి దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలు రాబోతున్నాయి. ఇప్పటికే ఎస్‌ఆర్‌ఎం, విట్ కొలువుదీరాయి. అన్ని కాలేజీలను తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం. భవిష్యత్‌లో ఎస్సీ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు మరిన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం."

**రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి కట్టాం**

"రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ లభించింది. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ మాట్లాడాలంటేనే ప్రజలు భయపడ్డారు. నాలాంటి వారు కూడా బయటకురాలేని పరిస్థితి. ఇప్పుడు మన పాలనలో స్వర్ణయుగం రానుంది. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడమే కాకుండా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే ఉద్దేశంతోనే జనసేన, బీజేపీతో కలిసి ఎన్నికలకు వెళ్లాం. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచాం. ఆవిర్భావం నుంచీ కుల వివక్షపై టీడీపీ యుద్ధం చేసింది. జీవో నం..694 ప్రకారం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశాం. కుల వివక్ష చూపే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టేందుకు ఆదేశాలు ఇచ్చాం. ఎస్సీ అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక కోర్టులు పెట్టాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడే అంబేడ్కర్‌కు భారతరత్న వచ్చింది. నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడే ఎస్సీ వర్గానికి చెందిన కే.ఎల్.నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం."

**ఆద్యంతం ఉత్సాహభరితం!**
**సీఎం సరదా ప్రసంగం**

గుంటూరుజిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. మూడున్నర గంటలపాటు సాగిన సభలో సభికులకు విసుగురాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపన్యాసం సాగింది. సభికుల్లో ఉత్సాహాన్ని నింపుతూ మొదలైన ఉపన్యాసం ఎన్నోరకాల భావోద్వేగాలకు వేదికైంది. చంద్రబాబు యువతలో జోష్ నింపుతూనే, వారికి బాధ్యత గుర్తుచేశారు. తమ తప్పులను సైతం నవ్వుతూనే అంగీకరిస్తూ, వైసీపీ అబద్ధపు ప్రచారాలతో

# తిరుమలను భ్రష్టుపట్టించారు

-మొదటిపేజీ తరువాయి

**స్వర్ణసాగరం తిరుపతి(కల్చరల్)**

గత ఐదేళ్లు తిరుమలలో అక్రమాలు, అవినీతే రాజ్యమేలాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు నిప్పులు చెరిగారు. తిరుమలను భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారికి నివేదించే ప్రసాదాల నుంచి భక్తులకు అందించే అన్న ప్రసాదాల వరకూ కల్తీకి పాల్పడ్డారన్నారు. ఇక, గోశాల గురించి ఎంత చెప్పినా తక్కువేనని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలోనే తిరుపతిలోని గోశాలలో అక్రమాలు, అవినీతి చోటు చేసుకున్నాయని ఉద్ఘాటించారు. 2021-24 మధ్య కాలంలో గోశాలను ఆర్థిక వనరుగా మార్చుకున్నారని, మూగజీవాలైన గోవులకు పెట్టే దాణాలోనూ సొమ్ములు నొక్కేశారని, పురుగులు పట్టిన దాణాను పెట్టారని తెలిపారు. భారీ సంఖ్యలో గోవులు చనిపోయినా.. ఆనాడు వివరాలు వెల్లడించకుండా, మూడో కంటికి తెలియకుండా దాచేశారని చెప్పారు. కనీసం విజిలెన్స్ అధికారులను కూడా గోశాలలోకి రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. 'లడ్డూ నెయ్యి నుంచి పాల వరకు అన్నీ కల్తీ చేశారు." అని వ్యాఖ్యానించారు. కాగా, నేడు అవాస్తలను ప్రచారం చేస్తూ.. వాస్తవాలను వక్రీకరిస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని నిప్పు లు చెరిగారు. గోవుల మరణాలకు సంబంధించి భూమన చేసిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. గోవుల సహజ మరణాలను రాజకీయాలకు వాడుకోవడం సరైంది కాదన్నారు. 2021-24 మధ్య ఒక్క గోశాలలోనే కాకుండా.. టీటీడీలోని అనేక విభాగాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని, అవన్నీ ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయన్నారు. సోమవారం తిరుపతిలో శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. గత 10 నెల ల్లో సాధారణ భక్తుల ఇబ్బందులు తగ్గించే ప్రయత్నం చేశామన్నారు.

**గోశాలను సొంతమనుకున్నారు!**

టీటీడీ గోశాలను 2021-24 మధ్య కొందరు తమ సొంతమనుకున్నారని, అనేక అవకతవకలు, అక్రమాలకు పాల్పడ్డారని ఈవో శ్యామలరావు వ్యాఖ్యానించారు. ఆ నాలుగేళ్లలో విజిలెన్స్ నివేదికలు, వీడియోలు, ఫొటోలు టీటీడీ రికార్డుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరణించిన గోవుల వివరాలు దాచి పెట్టడమే కాకుండా.. గోశాల నిర్వహణను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు.

దీంతో గోశాల నిర్వహణ దారుణంగా ఉండేదన్నారు. పురుగులు పట్టిన దాణా పెట్టడమే కాకుండా, లేబుల్ కూడా లేని మందుల కొనుగోళ్లు, కాలం చెల్లిన మందుల వాడకం, దాణా కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వంలో విజిలెన్స్ అధికారులను కూడా గోశాలలోకి అనుమతించలేదు. వారు ఫొటోలు, వీడియోలు తీయకుండా అడ్డుకున్నారు. విజిలెన్స్ నివేదికల్లో ఇవన్నీ ఉన్నాయి." అని శ్యామలరావు తెలిపారు. అగ్నిప్రమాదాలు, పైపులైన్లు కాలిపోవడం వంటి ఘటనల్లో కూడా నష్టాన్ని అధికంగా చూపించారన్నారు. ఆవులు లేని కమలయ్యగారిపల్లె గోశాలకు



తిరుపతి గోశాలతో కలిపి దాణా సరఫరాకు టెండర్లు పిలిచి అక్రమాలకు పాల్పడ్డారని.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విజిలెన్స్ నివేదిక ఇచ్చినా చర్యలు తీసుకోలేదని, తాము వచ్చిన తర్వాత వాటిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**మనోభావాలు దెబ్బతీయకండి**

హిందువుల మనోభావాలను, టీటీడీ ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా భూమన కరుణాకర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఈవో శ్యామలరావు అన్నారు. వాస్తవాలను వక్రీకరించి ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. 2024 మార్చిలో వైష్ణవి డెయిరీకి 14 లక్షల లీటర్ల పాలను సరఫరా చేయడానికి గత పాలకమండలి అనుమతి ఇచ్చిందని, అయితే తాము ఆ పాలలో నాణ్యత లేదని గుర్తించి రద్దు చేశామన్నారు. కరుణాకర్‌రెడ్డికి గోశాల మీద అంత ప్రేమ ఉంటే అలా ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఈ ఏడాది తొలి మూడు నెలల్లో 43 గోవులు మాత్రమే మృతి చెందాయని వెల్లడించారు. ఎక్కడో మృతి చెందిన గోవులను టీటీడీ గోశాలలో మృతిచెందినట్లు చెప్పడం భావ్యం కాదన్నారు. గోశాలలో 2022 నుంచి భర్తీ చేయని 135 పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. తిరుమలలో శ్రీవారి దర్శనానికి టికెట్లు, వసతి వంటివి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలన్నా పలువురు భక్తులు దళారీలను ఆశ్రయించే పరిస్థితి గతంలో ఉండేదని ఈవో శ్యామలరావు చెప్పారు. సాధారణ ఇంజనీరింగ్ అధికారి 30 ఏళ్లుపైన పనిచేస్తే చీఫ్ ఇంజినీరు అవుతారని, ఐటీ విభాగం జీఎం పోస్టుకు అలాంటి అర్హత కలిగిన అధికారి ఉండాల్సి ఉందన్నారు. గతంలో ఐటీ జీఎం పోస్టు కోసం నోటిఫికేషన్ ఇస్తే 69 దరఖాస్తులు వచ్చాయని, అందులో ఇద్దరిని ఎంపిక చేస్తే ఒకరు ఇంటర్వ్యూకి రానందున మిగిలిన వ్యక్తిని జీఎంగా నియమించారన్నారు. అధికారులు వద్దన్నా కూడా బోర్డు నిర్ణయం పేరిట అర్హత లేని వ్యక్తిని జీఎంగా నియమించారన్నారు. దీంతో ఒక దళారీ 50 సార్లు సేవా టికెట్లను బుక్ చేసుకున్నారని, ఇంకొక దళారీ 200 వసతి సేవలు పొందారన్నారు. మరొకరు 500 ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లు పొందారని.. ఈ విధంగా టీటీడీ ఐటీ వ్యవస్థ మొత్తం దళారీల చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. తాజాగా సుమారు 30 వేల మంది దళారీలను బ్లాక్ చేయడంతో పాటు పలువురిపై కేసులు నమోదు చేశామన్నారు. ఇప్పుడా అధికారిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**'సేంద్రీయం'గా దోచేశారు!**

శ్రీవారి అన్నప్రసాదాల విషయంలో నాణ్యత లేని బియ్యం, తక్కువ పరిమాణంలో పంపిణీ వంటివి గుర్తించామని ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. 2021-24 మధ్య కేజీ రూ.600 ఉండే నెయ్యికి రూ.2000 చొప్పున, రూ.50 బియ్యానికి రూ.90, రూ.60 ఉండే బెల్లం కోసం రూ.120.. ఇలా ఇష్టానుసారం ధరలు నిర్ణయించి దోచేశారని ఆరోపించారు. కేవలం రూ.3 కోట్ల విలువైన విరాళాలు తీసుకుని రూ.25 కోట్ల విలువైన దాతల పాస్ పుస్తకాలను విడుదల చేశారని వివరించారు. వాటన్నింటినీ గుర్తించి రద్దు చేశామన్నారు.

ఆవు నెయ్యిలో యానిమల్ ఫ్యాట్, వెజిటేబుల్ ఫ్యాట్ కలిసిందని ఎన్‌డీడీబీ నుంచి నాలుగు రిపోర్టులు రావడంతో ఏఆర్ డెయిరీని బ్లాక్ లిస్టులో పెట్టామని ఈవో శ్యామలరావు వెల్లడించారు. ఏఆర్ డెయిరీ స్వయంగా నెయ్యి సరఫరా చేయలేక వైష్ణవి డెయిరీని ఆశ్రయిస్తే ఆ డెయిరీ బోలేబాబా డెయిరీ నుంచి నెయ్యి సేకరించిందన్నారు. దీనిపై సిట్ విచారణ కొనసాగుతోందని, ఇద్దరు టీటీడీ అధికారులను విచారించాల్సి ఉందని, సిట్ అనుమతి కోరిందన్నారు. దీనికి త్వరలో అనుమతి ఇస్తామన్నారు. రూ.320కి స్వచ్ఛమైన లీటరు ఆవు నెయ్యి ఎలా వస్తుందని ఈవో ప్రశ్నించారు. కనీసం బయటకు పంపి అయిన పరీక్షలు చేయకుండా రివర్స్ టెండర్ విధానంలో రూ.320 ధరతో కాంట్రాక్టు కేటాయించడం వల్లే కల్తీ జరిగిందన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు తాము స్వచ్ఛమైన నందిని నెయ్యిని వినియోగిస్తున్నామన్నారు.

## లిక్కర్ స్కామ్‌లో 'సిట్' దూకుడు

-మొదటిపేజీ తరువాయి

**నోటీసులు ఇచ్చినా.**

వాస్తవానికి కసిరెడ్డిని మార్చి చివరి వారం, ఏప్రిల్ మొదటి వారంలో విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే, ఆయన డుమ్మా కొట్టారు. ఈ క్రమంలో కోర్టు ఆదేశించాక మరోమారు ఈ నెల 9న విచారణకు రావాలని 5వ తేదీనే నోటీసు ఇచ్చారు. అయితే, తొలి రెండు నోటీసులకు.. కారణం చెబితేనే వస్తానని కసిరెడ్డి భీష్మించారు. అంతేకాదు, ఆ వెంటనే కోర్టును ఆశ్రయించారు. సిట్ చట్టబద్ధతను ప్రశ్నించారు. దీనిపై జరిగిన విచారణ అనంతరం.. సిట్‌కు చట్టబద్ధత ఉందని, విచారణకు సహకరించాలని కోర్టు తేల్చి చెప్పింది. దీంతో పోలీసులు ఈ నెల 5న మరోసారి నోటీసు ఇచ్చారు. 9న విచారణకు రావాలని కోరారు. అయితే, హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేసిన కసిరెడ్డి.. విచారణకు డుమ్మా కొట్టారు. ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకున్నారు.

**కర్త-కర్మ-క్రియ!**

రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో మాజీ సీఎం జగన్‌కు కర్త, కర్మ, క్రియ అయిన రాజ్ కసిరెడ్డి పాత్రపై కీలక సమాచారాన్ని సేకరించిన సిట్ ఆయన్ను ప్రశ్నిస్తే కేసు కొలిక్కి వస్తుందని భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించారని అంచనా వేశారు. మద్యం తయారీదారుల నుం చి ప్రతి నెలా రూ.60 కోట్లకు తగ్గకుండా వసూలు చేసి సుమారు రూ.3 వేల కోట్ల వరకు తాడేపల్లి ప్యాలెస్ పెద్దలకు చేర్చినట్లు ఆరోపణలున్నాయి. లంచాల నెట్‌వర్క్‌ను రూపొందించి వైసీపీ ప్రభుత్వంలో పెద్దరెడ్డిగా పేరున్న నాయకుడితో కలిసి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటు చేసుకుని దందా నిర్వహించినట్లు ఆధారాలు లభించాయి. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవహారం తాడేపల్లి వరకు వెళ్తుందని భావించి కొందరు పెద్దలు కసిరెడ్డిని తప్పించినట్టు సిట్ వర్గాలు అనుమానిస్తున్నాయి.

## తెలంగాణలో అడవులపైకి బుల్డోజర్లు

-మొదటిపేజీ తరువాయి

**ప్రజలకు కాంగ్రెస్ విశ్వాసఘాతుకం**

కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రజల పట్ల ఆ పార్టీ విశ్వాసఘాతుకానికి పాల్పడుతోందని ప్రధాని మోదీ విమర్శించారు. ఆ రాష్ట్రాల్లో అభివృద్ధిని, సంక్షేమాన్ని అటకెక్కించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలోని కర్ణాటకలో విద్యుత్ నుంచి పాల దాకా, బ స్సు చార్జీల నుంచి విత్తనాలకు దాకా ప్రతిదాని ధరలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. సిద్ధరామయ్య ప్రభుత్వం అవినీతిలో కర్ణాటకను దేశంలోనే నంబర్ వన్ చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం ప్రజల ముందు రెండు మోడళ్లు ఉన్నాయని మోదీ చెప్పారు. అందులో కాంగ్రెస్ మోడల్ పూర్తిగా అబద్ధమని నిరూపితమైందని, ఆ పార్టీలో కుర్చీ గురించి మాత్రమే ఆలోచిస్తారని పేర్కొన్నారు. రెండో మోడల్ సత్యం ఆధారంగా బీజేపీ చేస్తున్న పరిపాలన అని మోదీ చెప్పారు. అంబేడ్కర్ ఆలోచనల దిశలో బీజేపీ పాలన కొనసాగుతోందన్నారు.

**ముస్లింలపై అంత ప్రేముంటే కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేయాలి**

తమ కొత్త వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తోందని.. యూపీఏ హయాంలో 2013లో తెచ్చిన చట్టం భూమాఫియాకు మాత్రమే పనికొచ్చిందని ప్రధాని మోదీ మండిపడ్డారు. తాము తెచ్చిన కొత్త చట్టం ముస్లింలలోని పేద, పస్మాండ కుటుంబాలకు న్యాయం చేస్తుందని, ఇది అసలైన సామాజిక న్యాయమని చెప్పారు. ముస్లిం యువత ఇంకా టైర్లకు పంచర్లు వేసుకుంటూ బతకాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్యానించారు. ముస్లింల విషయంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేమే ఉంటే కాంగ్రెస్ అధ్యక్షుడిగా ముస్లింను ఎన్నుకోవాలని.. కాంగ్రెస్ పార్టీ తరఫున 50 శాతం ఎంపీ టికెట్లను ముస్లింలకు ఇవ్వాలని సవాల్ చేశారు. ఒక్క ముస్లింలు అని మాత్రమేకాదు, కాంగ్రెస్ ఎవరికీ కూడా మంచి చేయాలని చూడదని, అది కాంగ్రెస్ నైజమని మోదీ ఆరోపించారు. కర్ణాటకలో మత ప్రాతిపదిక రిజర్వేషన్లు ఇవ్వాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగానికి, అంబేడ్కర్ ఆశయాలకు విరుద్ధమని పేర్కొన్నారు.

## హమ్మయ్య.. చెన్నై గెలిచింది..

-మొదటిపేజీ తరువాయి

**రషీద్-రచిన్ శుభారంభంతో..:** ఓ మాదిరి ఛేదనలో చెన్నైకి అదిరే ఆరంభం లభించింది. తొలి ఐపీఎల్ మ్యాచ్‌లోనే షేక్ రషీద్ ఓపెనర్‌గా బరిలోకి దిగి బెదురులేకుండా ఆడాడు. చూడముచ్చటైన షాట్లతో జట్టుకు తనపై నమ్మకం కుదిరేలా ఆకట్టుకున్నాడు. తొలి ఓవర్‌లో మరో ఓపెనర్ రచిన్ రెండు ఫోర్లు బాదగా.. ఆ తర్వాతి ఓవర్‌లో రషీద్ మూడు ఫోర్లు బాది వహ్వా అనిపించాడు. అంతేకాకుండా శార్దూల్ వేసిన ఓవర్‌లోనూ మరో మూడు ఫోర్లతో 14 రన్స్ అందించాడు. అయితే ఆత్మవిశ్వాసంతో కనిపించిన అతడు భారీ షాట్‌కు యత్నించి అవేశ్‌కు చిక్కాడు. రషీద్ 27 పరుగుల్లో ఆరు ఫోర్లు ఉండడం విశేషం. అతని జోరుతో పవర్‌ప్లేలో చెన్నై 59/1 స్కోరుతో పటిష్ఠంగా కనిపించింది. కానీ ఆ తర్వాత స్పిన్నర్లు హవా చూపడంతో ఒక్కసారిగా తడబడింది. స్కోరు నెమ్మదించడంతో పాటు స్వల్ప వ్యవధిలోనే రచిన్, త్రిపాఠి (9), జడేజా (7), విజయ్ శంకర్ (9)ల వికెట్లను కోల్పోయింది. అప్పటికి స్కోరు 111/5. ఈ స్థితిలో ప్రేక్షకుల హోరు మధ్య అడుగుపెట్టిన ధోనీ 16వ ఓవర్‌లో రెండు ఫోర్లు, తర్వాత శార్దూల్ ఓవర్‌లో భారీ సిక్సర్‌తో ఒత్తిడి తగ్గించాడు. ఇక 19వ ఓవర్‌లో దూబే 4,6.. ఎంఎస్ 4తో 19 రన్స్ రావడంతో ఎల్‌ఎస్‌జీ ఆశలు వదులుకుంది. ఆరు బంతుల్లో ఐదు రన్స్ కావాల్సిన వేళ దూబే 4తో మరో మూడు బంతులుండగా చెన్నైకి విజయం దక్కింది.

**పంత్ పోరాటం:** సీజన్‌లో తొలిసారిగా చెన్నై బౌలర్లు క్రమశిక్షణాయుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు. మధ్య ఓవర్లలో మరింత కట్టుదిట్టం చేయడంతో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ పరుగుల కోసం చెమటోడ్చింది. ముఖ్యంగా స్పిన్నర్ నూర్ అహ్మద్ తన మ్యాజిక్ బంతులతో వణికించాడు. అయితే పంత్ మాత్రం తొలిసారి బ్యాట్ ఝుళిపించాడు. చివరి మూడు ఓవర్లలో అతడి ఎదురుదాడికి లఖ్‌నవూ 44 రన్స్‌తో గౌరవప్రదమైన స్కోరందుకుంది. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ మార్‌క్రమ్ (6)ను ఖలీల్ అవుట్ చేశాడు. కవర్ పాయింట్‌లోకి కొట్టిన బంతి గాల్లోకి లేవగా త్రిపాఠి వేగంగా పరిగెత్తుతూ డైవింగ్ క్యాచ్ అందుకున్నాడు. అలాగే నాలుగో ఓవర్‌లోనే ప్రమాదకర పూరన్ (8)ను అన్షుల్ కాంబోజ్ ఎల్బీ చేయడంతో జట్టు పవర్‌ప్లేలో 42/2 స్కోరుతో నిలిచింది. క్రీజులో మార్ష్, పంత్ ఉన్నా బంతి బ్యాట్ మీదికి రాకపోవడంతో భారీ షాట్లకు ఇబ్బందిపడ్డారు. మూడో వికెట్‌కు 50 పరుగులు చేరిన వెంటనే మార్ష్‌ను జడేజా బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత 12వ ఓవర్‌లో బదోని (22) రెండు వరుస సిక్సర్లతో కాస్త కదలిక తెచ్చాడు. అయితే తర్వాతి ఓవర్‌లోనే తను క్యాచ్ అవుటైనా అది నోబ్‌గా తేలింది. అలాగే 14వ ఓవర్ తొలి బంతికి అంపైర్ ఎల్బీ ఇచ్చినా రివ్యూలో బతికిపోయాడు. కానీ నాలుగో బంతికి ధోనీ స్టంప్ చేయడంతో వెనుదిరగక తప్పలేదు. మరోవైపు 14-17 ఓవర్ల మధ్య చెన్నై బౌలర్లు 18 పరుగులే ఇవ్వడంతో 150 స్కోరు కూడా కష్టమే అనిపించింది. ఈ దశలో పంత్ రెండు సిక్సర్లతో 18వ ఓవర్‌లో 18 రన్స్ రాబట్టాడు. అలాగే ఐపీఎల్‌లో 19 ఇన్నింగ్స్ తర్వాత తను అర్ధసెంచరీ కూడా పూర్తి చేశాడు. తర్వాతి ఓవర్‌లోనూ పంత్, సమద్‌ల సిక్సర్లతో 16 రన్స్ సమకూరాయి. ఇక చివరి ఓవర్‌లో పంత్, శార్దూల్ (6)ల వికెట్లను పథిరన తీయగా సమద్ రనౌటయ్యాడు. అయితే 10 రన్స్‌తో ఎల్‌ఎస్‌జీ 160 స్కోరు దాటగలిగింది.

## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం



**వాకాడు, స్వర్ణసాగరం ఏప్రిల్ 14**

చిన్నప్పటి నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఎదిగిన భారతరత్న డాక్టర్.బిఆర్ అంబేద్కర్ జీవితం ప్రజలకు స్ఫూర్తిదాయకమని సమాజ చైతన్య సమితి వ్యవస్థాపకులు డాక్టర్ రామకృష్ణ రావు సూచించారు. సోమవారం వాకాడులో సమాజ చైతన్య సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ముందుగా వాకాడు బీసీ కాలనీ నుంచి బజారు మీదుగా అశోక పిల్లర్ కూడలి వరకు పురవీధుల్లో మేళ తాళాలు, బాణా సంచాల నడుమ అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగింపు చేస్తూ.. భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితాన్ని ప్రజలందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలు కొనసాగించే దిశగా అందరూ కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమాజ చైతన్య సమితి సభ్యులు, వాకాడు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

బానిస సంకెళ్లను తన రాతలతో భారత రాజ్యాంగాన్ని రచించిన మేధావి, అంటరానితనాన్ని వెంటపడి తరిమిన గొంతు కుల నిర్మూలన కురుక్షేత్రంలో పిడికిలి బిగించి పోరాడిన శక్తి, మతం కంటే మానవత్వం గొప్పదని చెప్పిన వ్యక్తి, పేదరికంలో మగ్గిపోతున్న లక్షలాదిమంది వైపు నిలబడిన సైన్యం, బడుగు జీవుల పాలిట నిలువెత్తు ధైర్యం, స్వేచ్ఛ సమానత్వం సోదర భావం వంటి సిద్ధాంతాలపై ఆధారపడే నూతన సమాజానికి బాటలు వేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా మడకశిర పట్టణంలోనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, టి ఎన్ టి యూ సి మడకశిర అధ్యక్షుడు రాజు, క్లస్టర్ ఇంచార్జ్ నరేష్ కన్నా, కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, నాగేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్, తెలుగు యువత తిమ్మరాజు, మార్కెట్ బాబు, గంగాధర్, వైబి నాగరాజు,శంకర, రమేష్, లాయర్ మారుతి, రవి, నారాయణ,మంజునాథ్, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, డీలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



# కె వి బి పురం మండలంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**స్వర్ణ సాగరం కె విబిపురం :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు కె వి బి పురం మండలంలో,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రామాంజులు నాయుడు, తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి అధ్యక్షతన, జనసేన మండల అధ్యక్షులు థామస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం అంబేద్కర్ జన్మదిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కె.వి.బి పురం మండలం,ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం నాయకులు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రామాంజులు నాయుడు , తిరుపతి పార్లమెంటు రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి , జనసేనా అధ్యక్షులు థామస్, బీజేపీ అధ్యక్షులు బాబు యాదవ్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి సురేష్ రెడ్డి,మండల యంఆర్ఓ మునిరత్నం, జిల్లా రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, సత్యవేడు నియోజకవర్గం యస్సి సెల్ అధ్యక్షుడు సాధు,మండల యస్సి సెల్ అధ్యక్షుడు సురేష్, మాజీ సర్పంచ్లు, బూత్ ఇంచార్జీలు, వెంకటేష్,నాగరాజు బలరామయ్య,ఆరుముగం,రాజశేఖర్ నాయుడు, సుకుమార్, మనోహర్, దళిత సంఘాల నాయకులు రవిచంద్ర, మురగయ్య, ఎన్ డి ఏ కూటమి కార్యకర్తలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీపుల్ రైట్స్ అసోసియేషన్ కే వి బి పురం మండలం అధ్యక్షులు వి.థామస్ ఉపాధ్యక్షులు రవి జనరల్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం (రాస) గణేష్, వసంతరావు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.





# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

మడకశిర పట్టణం పెనుగొండ రోడ్డులోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని సవిధాన భారత రాజ్యాంగం ఒక్క భారత దేశంలో మాత్రమే ఉందని అలాంటి భారతదేశంలో మనందరం జన్మించడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెలవాయి నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు కె ఆర్ వి గుప్తా, టీచర్ సెల్ జిల్లా కోకన్వీనర్ లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు భానుదాస్,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మతం లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా కార్యదర్శి చిదానంద నాయుడు,నాగభూషణ్ రెడ్డి, శివరాం రెడ్డి,తిప్పన్న, నారాయణ,నరసింహప్ప దొడ్డయ్య, పెన్నప్ప, కవితమ్మ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# "సమాజ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్"



**జయంతి సందర్భంగా కోవెర పాలెం మాజీ సర్పంచ్ తలమంచి**

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 14 :**

సమాజానికి స్ఫూర్తి ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోవెర పాలెం మాజీ సర్పంచ్ తలమంచి సురేంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో నక్క మనోహర్ నేతృత్వంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బాల్యం న్యాయవాద వృత్తిలో అనేక అసమానతలు ఎదుర్కొని రాజ్యాంగ రచనకు రూపకర్తగా నిలిచి ప్రజాస్వామ్యానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పోరాడు సమీకరించు బోధించు అన్న మార్గదర్శకాలు ఆయన భవిష్యత్తు స్ఫూర్తికి నిదర్శనాలని తెలిపారు. తమ గ్రామంలో ఆ మహనీయుని విగ్రహం పెట్టుకోవడం జయంతులు జరుపుకోవడం తమ గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టేందుకు యువత దృష్టి పెట్టాలన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో

నక్క మనోహర్ తో పాటు జే వినయ్ కే పవన్ ఎం తేజ ఎం శివ కే ప్రశాంత్ కే సంతోష్ కే భార్గవ్ ఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు

# మడకశిరలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా మడకశిర పట్టణంలోని అంబెద్కర్ సర్కిల్ నందు వైఎస్ఆర్సిపి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆద్వర్యంలో డాక్టర్.భీంరావ్.రాంజీ.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891జన్మించారు."బాబాసాహెబ్"అని ప్రసిద్ధి పొందారు. మన భారతదేశంలో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు. మన దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై పూర్తి స్థాయిలో అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని కోరారు.అలాగే ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్థాయిలో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెల్సుకోవడం వల్ల తప్పు ఏదో,మంచి ఏదో తెలుస్తుందని తప్పులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెల్సుకోవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. మన రాజ్యంగ గ్రంథంలోని అన్ని విషయాలు తెల్సుకొని దేశాన్ని ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఒక్కలిగా సంఘం అధ్యక్షులు రంగేగౌడ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, జిల్లా కార్యదర్శి జిబి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజు, కో ఆప్షన్ మేంబర్ ఎస్ ఎన్ కృష్ణమూర్తి , గౌడనహల్లి సర్పంచ్ హనుమంతప్ప, మెలవాయి ఎంపీటీసీ తిప్పేస్వామి, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బేగ్, నాయకులు, కురుబ శేషాద్రి, నాగభూషణ్ రెడ్డి, టీడీపల్లి రంగనాథ్,రాణా ప్రతాప్ రెడ్డి, నరసింహ, జక్కేపల్లి హరి,మల్లేష్, సికిందర్, ముస్లిం ఐక్యవేదిక పట్టణ అధ్యక్షులు జబి ఉల్లా, మంజు,మధు,యంజారప్ప, చిరంజీవి, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అమరాపురం స్వర్ణ సాగరంఏప్రిల్ 14 :**

మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మాల సోదరులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు అమరాపురం ఎంపీపీ ఈరన్న మరియు సీనియర్ మాల మహానాడు నాయకులు బసవరాజు, విరపసముద్రం నరసింహమూర్తి, పాండురంగమూర్తి, వెంకటేష్, ఐకెపి జయరామప్ప, ఉదుగూరు రాజప్ప, తిప్పే స్వామి, మూర్తి, న్యాయవాది కృష్ణమూర్తి తదితరులు విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అదేవిధంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాల సోదరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# చదువుకుపేదరికం అడ్డుకాదు మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్ రాజు



**గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

గుడిబండ మండల కేంద్రం గురుకుల కళాశాలలో 100% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినందుకు విద్యార్థులను అభినందించిన మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కళాశాలకు వెళ్లి మొదటి స్థానంలో నిలిచిన జిఎస్ తాండ కవితా బాయ్ బైపీసీలో 982 మార్కులతో పాసైన విద్యార్థినిని అభినందించడం జరిగింది. మరియు కళాశాల ప్రిన్సిపల్ వారి సిబ్బందిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ , జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, టి ఎన్ టి యు సి మడకశిర అధ్యక్షుడు రాజు, కె ఎన్ పల్లి సురేష్ ,క్లస్టర్ ఇన్చార్జులు లక్ష్మీ నరసప్ప, భీమ్ రాజు, ఎంపీటీసీ, శశిధర్, షబ్బీర్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని అభినందించిన డి యస్ పి సాయి ఈశ్వర్ యశ్వంత్



**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

తోపుడు బండి పై పండ్ల వ్యాపారం సాగిస్తూ కుమార్తెను చదివిస్తున్న షైక్ మహమ్మద్ ను కనిగిరి డిస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అభినందించ్చారు.మహ్మద్ కుమార్తె ఇంటర్ ద్వితీయ బైపీసీలో 989/1000మార్కులు సాధించిన నజ్మాను డిస్పీ అభినందించ్చారు. ఈ సందర్భంగా డిస్పీ కార్యాలయంలో చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా డిస్పీ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్ లో ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావలి,యస్ ఐ శ్రీరామ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి తో చితన్యలు అవ్వండి - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**



రేణిగుంట అంబేద్కర్ కూడలి లో వెలసి ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బాబా సాహెబ్ 134వ జయంతి ని పురస్కరించుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి గజ పూల మాల తో అలంకరించి, వందనం సమర్పించి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం ఎమ్మెల్యే బొజ్జల మాట్లాడుతూ దేశం లో ప్రజలందరూ స్వేచ్ఛ గా సమానమైన హక్కులతో జీవించటం కోసం రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటి మహనీయుని ఆదర్శంగా తీసుకొని యువత చైతన్యం గావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వినాయక హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మండల కన్వీనర్ నరసింహారెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప



**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

ఈరోజు ఉదయం ఆగలి మండలం ఇరిగేపల్లి గ్రామం వద్ద రెండు బైక్ లు ఢీకొనడంతో రోళ్ల మండలం వైస్సార్సీపీ కన్వినర్ నరసింహ రెడ్డి కి తలకు తీవ్ర గాయం తగలడంతో కర్ణాటక రాష్ట్ర తుమకురు పట్టణం వినాయక హాస్పిటల్ అడ్మిట్ అయి చికిత్స తీసుకొంటున్న నరసింహారెడ్డి ఈ విషయం తెలుసుకున్న మడకశిర వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప వినాయక హాస్పిటల్ లో నరసింహారెడ్డి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి కావలసిన చికిత్స అందించాలని కోరారు. త్వరగా కోరుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసారు. వీరితో పాటు రొల్ల జడ్పిటిసి సభ్యులు అనంతరాజు, మందలపల్లి సర్పంచ్ అశ్వత్ ,మంతేష్ , రవికుమార్,శేఖర్, నాగరాజు,యంజార్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు సరఫరాకు చర్యలు ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ చంద్రశేఖర్



**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 14.:**

మండలంలోని చిల్లకూరు గ్రామం అరుంధతి కాలనీకి రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆర్ డబ్ల్యు ఎస్ డి చంద్రశేఖర రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక ఏ ఈ మనోజ్ కుమార్ తో కలిసి అరుంధతి కాలనీలో పర్యటించి అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. గత కొంతకాలంగా త్రాగునీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న అక్కడ ప్రజల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా బోర్ పాయింట్ ఏర్పాటు చేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అప్పటివరకు పెళ్ళకూరులోని చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రతి రోజు వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీరు సరఫరా చేసేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

# ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు



**అమరాపురంస్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

మండల కేంద్రమైన అమరాపురం స్మృతివనం నందు సోమవారం మండలంలోని దళిత సోదరులు కలిసి ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని సీనియర్ నాయకులు అమరాపురం పంచాయతీ సర్పంచ్ వాగేష్, జడ్పిటిసి స్వారక్క, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీలు నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, అనిల్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ దళిత నాయకులు ప్రసాద్, నారాయణప్ప, తిప్పయ్య, జెకె మూర్తి,కెంచప్ప,జయకుమార్, చన్నప్ప, నాగరాజు, సురేష్ దేవరాజు, శంకర్, శివకుమార్, నరసింహమూర్తి, తదితరుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాల కుఅనగుణంగా వారి అడుగుజాడల్లో నడిచి సమాజాభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.విచ్చేసిన ప్రముఖులను ఘనంగా సన్మానం చేశారు. అమరాపురం ఎస్ఐ ఇషాక్ బాషా దంపతులచే దళిత సోదరులు ఏర్పాటుచేసిన భారీ కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరాపురం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాక్టర్ నందు అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా మాల సోదరులు బసవరాజు, నరసింహమూర్తి, పాండురంగమూర్తి,వెంకటేష్, జయరామప్ప, ఉదుగూరురాజప్ప, తిప్పే స్వామి, మూర్తి, న్యాయవాది కృష్ణమూర్తి తదితరులు కూడా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళులర్పించారు. దళిత సోదరులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

# ఉచిత రక్త శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిమూలం

**నాగలాపురం -స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:**

నాగలాపురం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ నాగలాపురం నలన్ విలియమ్స్ ఆధ్వర్యంలో ఉచిత రక్త శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి. ఆదిమూలం పాల్గొని ఉచిత రక్త శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటికీ రక్తదానం పై అనేక అపోహలు ఉన్నాయని,రక్తదానం చేయడం వల్ల బలహీనతకు దారితీస్తుందని చాలా మంది అనుకుంటుంటారు.అలాగే అనేక వ్యాధులకు దారితీస్తుందని అపోహ పడుతుంటారు.అయితే రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యత.ఆసుపత్రికి వెళ్ళే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరమవుతుందని,కొన్నిసార్లు రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నరని,రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే.మనం ఇచ్చే రక్తం ఆ రోజు కాకపోయిన మరో రోజు ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది.రక్తదానం మన శరీరానికి ఎలాంటి హాని కలిగించదని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు,కానీ అది మనకు అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.అనంతరం నాగలాపురం సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మొత్తం శారీరక ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని,రక్తదానం చేసినప్పుడు, ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేసే ప్లీహము సరికొత్త శక్తితో పనిచేయడం ప్రారంభిస్తుంది.రక్త ప్లాస్మా మన రోగనిరోధక కణాలైన ల్యాకోసైట్లను కూడా పెంచుతుంది.ఇవి చాలా తీవ్రమైన వ్యాధుల నుండి మనలను రక్షిస్తుందన్నారు.ఈ క్రమంలో విలియమ్స్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 40 మంది ఉచిత రక్తసంబంధించారని పేర్కొన్నాడు.ఈ కార్యక్రమానికి సహకరించిన కావ్య,వివేక,కమలి,రామ్ రిఎస్ పాల్గొన్నారు.



# 20 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత





**పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 14.:**

మండలంలోని దిగివచావలి గ్రామం వద్ద సోమవారం 21నల రేషన్ బియ్యాన్ని స్థానిక అధికారులు పట్టుకున్నారు. 71 వ నంబర్ జాతీయ రహదారి మార్గంలో దిగువచ్చావలి గ్రామం వద్ద శ్రీ కాళహస్తి నుండి నెల్లూరు వైపు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వాహనం టైరు పంచర్ కావడంతో బోల్తా పడింది. ఈ ఘటనలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న వ్యాపారులు 20 టన్నుల బియ్యం బస్తాలను హుటా హుటానా రహస్య ప్రదేశానికి తరలించారు. స్థానికుల సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం ఘటనా స్థలం నుంచి పరారయింది. అక్రమ రేషన్ బియ్యం సమాచారాన్ని స్థానిక తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డికి, సివిల్ సప్లై డిటి గోపీనాథ్ రెడ్డికి సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీఆర్వోలు రమేష్ వంశి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని నాయుడుపేట గోదాముకు తరలించారు. పరారైన వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 14 :**

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సోమవారం కనిగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో టీచర్ రాంమోహన్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు ఆయన సేవలను స్మరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్తగా ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని అన్నారు.కనిగిరి పోలీస్ సి ఐ షేక్ ఖాజా వలి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు కావాల్సిన అవసరాలను, హక్కులను తెలిపిన గొప్ప మహా నాయకుడు అని కొనియాడారు. ప్రజలకు రిజర్వేషన్లు, హక్కులు కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. సమాజంలో ఎలా నడుచుకోవాలో రాజ్యాంగంలో క్లుప్తంగా రచించి ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు.టీచర్ రాంమోహన్ మాట్లాడుతూ బాలికలు మంచిగా విద్యనభ్యసించి ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయసాధనలో, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా టీచర్ రాంమోహన్ సహకారంతో ఆయన జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్, సి ఐ చేతులు మీదగా బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హసీనా బేగం,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆర్ టి సి కండక్టర్ రమేష్ బాబు, ఉపాధ్యాయుడు పి. మాలకొండయ్య,ఎరువారి పల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, జర్నలిస్ట్ ఆగస్టిన్, సర్పంచ్ దశరథ, అంబేద్కర్ యూత్ నాయకులు, బి ఓ ఐ ఉద్యోగి యు. లక్ష్మీనారాయణ,రాయని రాజేష్,దమ్ము శ్రీను, కె జి బి వి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా "పి.ఎం.ఆర్ ధీరజ్ "



**వి.కోట స్వర్ణ సాగరం ఏప్రిల్ 14. :**

చిత్తూరు జిల్లా వి.కోట మండలం, వి.కోట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వీకోట మేజర్ గ్రామపంచాయతీ చౌడేపల్లి గ్రామానికి చెందిన దివంగత పిఎం రామమూర్తి తనయుడు పి ఎం ఆర్ కళ్యాణ మండపం అధినేత పిఎం ధీరజ్ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ గా ఏకగ్రీవంగా నియామకం కావడం పట్ల వీకోట పంచాయతీ ప్రజలు మరియు కూటమి ప్రభుత్వం నాయకులు ధీరజ్ కు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ధీరజ్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి పథంలో నడిపించి పేదలకు సకాలంలో వైద్యం అందే విధంగా డాక్టర్లను అందుబాటులో ఉంచి పేదలసేవే పరమావధిగా భావించి ఆసుపత్రిలోని సౌకర్యాలను దినదిన అభివృద్ధికి ముందుండి సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వపరంగా మన ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైనటువంటి సదుపాయాలను పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమర్నాథ్ రెడ్డి సహకారంతో అందుబాటులోనికి తీసుకువస్తామని సభాముఖంగా తెలియజేసినారు.

# నాగలాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**నాగలాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా నాగలాపురం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు అపరంజి రాజు,మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధా చిన్న దొరై ఆద్వర్యంలో డాక్టర్.భీంరావ్.రాంజీ.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూమన భారతదేశంలో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు.మన దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై పూర్తి స్థాయిలో అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని కోరారు.అలాగే ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్థాయిలో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెల్సుకోవడం వల్ల తప్పు ఏదో,మంచి ఏదో తెలుస్తుందని తప్పులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెల్సుకోవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందని తెలిపారు.మన రాజ్యంగ గ్రంథంలోని అన్ని విషయాలు తెల్సుకొని దేశాన్ని ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891 జన్మించారు."బాబాసాహెబ్"అని ప్రసిద్ధి పొందారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు అపరంజి రాజు,వైస్ ఎంపీపీ కుమారి ఉదయ్ కుమార్ రెడ్డి,వైస్ సర్పంచ్ సునీత హరిబాబు నాయుడు, వార్డ్ మెంబర్లు ఉదయకుమార్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, ఎంపిటిసి అభ్యర్థి సుకుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జేమ్స్, నాయకులు అలగేసన్,గజేంద్ర,ధనరాజ్,గిరి,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మహాజ్ఞాన సంపన్నుడు టిడిపి సీనియర్ నేత యాగాని బెన్ని





పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 14.:

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా జ్ఞాన సంపన్నుడు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యాగాని బెన్నీ ప్రశంసించారు. సోమవారం అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లాతో కలిసి పూలమాలలు వేసి జయంతి వేడుకలు చేపట్టారు. భారీ కేకును కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగాన్ని బెన్ని మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటివరకు 36 డిగ్రీలు సాధించిన మహాగనుడు, ప్రపంచ మేధావి అంబేద్కర్ ఒక్కరేనని పేర్కొన్నారు. ఆనాటి సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషిచేసి దేశంలోనే దళితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే విధంగా రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లను వెయ్యి సంవత్సరాలకు వర్తించేలా చట్టాలు తీసుకొచ్చారన్నారు. భారత రాజ్యాంగంలోని చట్టాల వల్ల దళితులు, సామాన్యులు, పేదలు, పేదింటి మహిళలు ఉన్నత చదువులు చదవడానికి, సమాజంలో సగౌరవంగా తిరగడానికి అంబేద్కర్ కృషి అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల ఆగడాలను ఆనాటి దళిత స్త్రీలు తట్టుకోలేక, మానభంగాలు, అత్యాచారాలు, బానిస బతుకుల నుండి విముక్తి పొందేందుకు పేదల పాలిట దేవుడిగా పుట్టిన అంబేద్కర్ గొప్ప వేదాంతీ అని కొనియాడారు. అంటరానితనం అమానుషం అని, కుల మత తారతమ్యం లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని హేతువు పలికారు. అయితే కొందరు భూస్వాములు కార్యక్రమంలో రాజ్యాంగం లోని అనేక ఆర్టికల్ ను మార్పు చేస్తూ మళ్లీ దళితులను అణగదొక్కే ప్రయత్నాలు చేస్తుండడం అన్యాయమన్నారు. అంబేద్కర్ కృషి ఫలితంగా నేడు దళిత బిడ్డలందరూ ఉన్నత చదువులు చదువుకుంటున్నారని, మంచి పదవులు అలంకరిస్తున్నారని వివరించారు. అలాగే నెలబల్లి గ్రామ సచివాలయం నందు ఎంపీపీ శేఖర్ రెడ్డి, అక్క గారి పేటలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు యద్దల నరేంద్ర రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాకబ్, మనీ, పోలయ్య, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ



వి.కోట స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:-

పలమనేరు నియోజకవర్గంలోని వీ.కోట మండల తెలుగుదేశం పార్టీ సర్వ సభ్య సమావేశంలో పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సాధికార సారధి ల ఎంపిక త్వరగా చేపట్టాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో నాయకులు ముందుండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలన్ని అంచలంచెలుగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు,ఈశ్వర్ గౌడ్, చౌడప్ప, నాగభూషణం, ధీరజ్, శభరీష్,మహిళా అధ్యక్షురాలు శివకుమారి తదితరులు పాల్గొన్నార్ను

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ - ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ రూపశిల్పి,దళిత, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఒంగోలు బస్టాండ్ లోని విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలిసి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప దార్శనికుడని, దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.అట్టడగుడు, పేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఎన్నో కష్ట, నష్టాలు ఎదుర్కొని ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని చెప్పారు..అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శనీయం కావాలన్నారు..ఇలాంటి మేధావి మన దేశంలో జన్మించడం మనందరికీ గర్వకారణమన్నారు. అంబేద్కర్ భావజాలం, ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణ రెడ్డి,అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,దంతులూరి ప్రకాశం,పెరుగు. మురళికృష్ణ,చింతగుంట్ల. సాల్మన్ రాజ్,రాచపూడి మాణిక్యాలరావు,వైఎం సరిత,పులి శాంతి,తమ్మినేని సుజాత,కటికల వెంకటరత్నం,దీప, ఎ.నాగమణి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి,ఆవుల కృష్ణారెడ్డి,సైకం ఏడుకొండలు రెడ్డి,షకీలా, సుస్మిత,భారతి,మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన మహెూన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్



మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 14

బడుగు బలహీన వర్గాల జీవితంలో వెలుగు నింపిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన జయంతిని ప్రతి చోట ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా కనిగిరి ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక న్యాయస్ఫూర్తి ప్రదాత ప్రజా పాలనకు దిక్సూచి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.భారతదేశంలోని ప్రతి ఒక్క వ్యక్తికి రాజ్యాంగ ఫలాలు చేరేలా వారి కృషి ఎనలైందని అన్నారు అగ్రవర్ణాల్లోని పేదలకు సైతం రాజ్యాంగఫలాలు అందాలని ఆయన ఆకాంక్షించారని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛ స్వాతంత్రాలు సమపాలలో అనుభవించేలా చేశారని అన్నారు మహిళ లకు ఆస్తి హక్కు రాజకీయ రిజర్వేషన్ కల్పించడం వల్ల నేడు అనేకమంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఉన్నారని అన్నారు వారి ఆశయాలు ముందుకు కొనసాగేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు పులి శాంతి మాణిక్య రావు, కౌన్సిలర్స్ తమ్మనేని సుజాత దేవరాజు రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



నాగలాపురం -స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:

నాగలాపురం మండలం టి.పి.పాల్యం గ్రామ పంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు పి.వి.చంద్రశేఖర్,గ్రామస్తుల మధ్య డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగలాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్,ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్, ప్రధాన కార్యదర్శి పార్తిబన్,ఎస్.యం. సురేష్,టిఎన్టియుసి తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ బాబు,జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు లీలా ప్రసాద్,జనసేన మండల యూత్ అధ్యక్షుడు దేవా, పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని కొనియాడారు.సోమవారం భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి గజ మాల వేసి నివాళి అర్పించారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విభిన్న మతాలు,కులాలు,ప్రాంతాల ఉన్న మన దేశంలోని అందరికీ ఆమోదయోగ్యంగా రాజ్యాంగాన్ని రచించి జాతికి అంకితం చేసిన మహెూన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి:



స్వర్ణ సాగరం ఏర్పేడు:-

ఏర్పేడు లో అంబేద్కర్ జయంతి సందర్భంగా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్, మాట్లాడుతూ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నల్లపాలెం శివయ్య, పాగాలి సర్పంచ్ రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు చెంగల్రాయులు, శివ, కృష్ణయ్య, నాగరాజు, లక్ష్మయ్య, వయల్ రెడ్డి, పలువురు దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నూతన మొబైల్ షాప్ ను ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రిబాలరాజు



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండల కేంద్రము లో సింహాద్రి మొబైల్ లిమిటెడ్ వారి ఆహ్వానం మేరకు మొబైల్ షాప్ ఓపెనింగ్ కి ముఖ్యఅతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వచ్చి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది చిర్రి బాలరాజు మాట్లాడుతూ మరెన్నో బ్రాంచెస్ డెవలప్ చేయాలనీ అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని మంచి ఆఫర్స్ తో కస్టమర్స్ ని ఆకట్టుకునే విధంగా సింహాద్రి మొబైల్స్ వరల్డ్ అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డిఏ కూటమి నాయకులు, పారేపల్లి రామారావు జేష్ఠ రామకృష్ణ చోడి పిండి సుబ్రహ్మణ్యం దుగ్గిన శ్రీను కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీడీవో ఆఫీస్ పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలసి శుభాకాంక్షలు తెలిపిన కొయ్యలగూడెం మండలం ఎంపీపీ గంజి మాల రామారావు మండలం పార్టీ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి గంగరాజు ఎంపీటీసీ గంటా శీను ఉపసర్పంచ్ కొండ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏలేటి చంద్రం దూలపల్లి కాంతారావు చిడిపి రవి మరియు మారుతి శ్రీను మేకల అన్నవరం చిటికె నాగార్జున చిక్కాల దుర్గాప్రసాద్ తోట స్నేహం ఖమ్మంపాటి బుజ్జిబాబు నిక్కర్ నాగేశ్వరావు కొనకల్ల రాము కరుటూరు చంటి ఎంపీటీసీ ప్రేమ్,దుర్గారావు,రాజేష్ రవికుమార్,ఎంపీపీ రామారావు పాల్గొన్న కార్యక్రమంలో అంకాలగూడెం గొల్లగూడెం గంగన్నగూడెం అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు అంకాలగూడెం అంబేద్కర్ యువసేన పాల్గొన్నారు

# తమిళ ఉగాది సందర్భంగా స్వామివారికి ప్రత్యేక చందన అలంకరణ

కాణిపాకం ,ఏప్రిల్ 14 స్వర్ణ సాగరం





కాణిపాకం తమిళ ఉగాది సందర్భంగా స్వామివారికి చందన అలంకరణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నందు తమిళ ఉగాది సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక చందనాలంకారం మరియు వివిధ రకాల పుష్పాలంకరణలు తో భక్తులను ఆకట్టుకున్నది , సాయంత్రం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కాణిపాకం చెందిన కీ .శే. రాజమాణిక్యం వారి కుమారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పరిసర ప్రాంత ప్రజలు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కార్యాలయం లో అంబేద్కర్ జయంతి వేడుకలు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 14



బంగారుపాళ్యం మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిఅంబేద్కర్ సేవలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు:

ఏర్పేడు స్వర్ణ సాగరం :-



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ రచయిత డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం నాయకులు రంగయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత ఇచ్చిన స్ఫూర్తితో మనువాదానికి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కరీముల్లా, రాంబాబు, ధర్మారెడ్డి, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్



కానిపాకం ఏప్రిల్ 14 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ప్రసిద్ధిచెందిన తెలుగు సినీ రచయిత మరియు రాజ్యసభ సభ్యులు విజయేంద్ర ప్రసాద్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటం అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, బాలకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

# వైభవంగా విశ్వ మేధావి రాజ్యాంగ రూప శిల్పి 134వ జయంతి



ఐరాల ఏప్రిల్ 14 స్వర్ణ సాగరం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు. ఐరాల సోమవారం విశ్వ మేధావి, భారత దేశ తొలి న్యాయ శాఖ మంత్రి,రాజ్యాంగ రూప శిల్పి,రాజ్యాంగ పరిషత్ ముసాయిదా చైర్మన్ డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పూతలపట్టు లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించిన ఐరాల మండల తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతు కూరి సోమశేఖర్ నాయుడు, అంబేద్కర్ అభిమానులు, వారసులు, తదితరులు పాల్గొన్నారు.

# భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి స్వర్ణ సాగరం

జీలుగుమిల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి, జయంతి వేడుకలో పాల్గొన్నారు శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ముందుగా ఈ జయంతిని ఇంత అద్భుతంగా నిర్వహించిన అంబేద్కర్ యూత్ కమిటీ జీలుగుమిల్లి వారికి, గ్రామ పెద్దలకు నా కృతజ్ఞతలు. ఇట్లాంటి మహానుభావుడి ఆదర్శాలు,వారు కృషి చేసినటువంటి పనులను ఈరోజు జ్ఞాపకం చేసుకోవడం చాలా అవసరం నేడు నియోజకవర్గంలో నేను ఇంతటి స్థాయిలో ఉండడానికి కారణం ఆయనే, నియోజకవర్గం,మండలం అభివృద్ధిలో నా సాయి శక్తుల కృషి చేస్తాను తదనంతరం జగదాంబ ఆటో ట్రాలీ యూనియన్ వారు నిర్వహించేటువంటి ర్యాలీని జండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ మనుగు రవి, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సుంకవెల్లి సాయి, సి హెచ్.ప్రసాద్ , మాజీ జెడ్పిటిసి కాసిన రాజబాబు ,జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ గౌరవ అధ్యక్షులు కందుల ప్రకాష్ మాస్టర్, సతీష్ , సిరి శెట్టి రాఘవులు, అరుణ్ కుమార్ ,అంబేద్కర్ యూత్ కమిటీ,ఎన్డిఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతిని సందర్భంగా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో టీఎన్ఎస్ఎఫ్ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి వివేక్, తిరుపతి టీఎన్ఎస్ఎఫ్ వెంకటేష్, ఎస్ వి, విశ్వవిద్యాలయం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బిశాటి వెంకటేష్, దేసిశెట్టి గంగాధర్, హరికృష్ణ, ఆదర్శ్, లారెన్స్ మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# అమరా హాస్పిటల్ రోబోటిక్ డే ఆఫర్‌కు అనూహ్యమైన స్పందన

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 14

అమరా హాస్పిటల్‌లో రోబోటిక్ డే సందర్భంగా నిర్వహించిన ఉచిత రోబోటిక్ ఆర్మ్–అసిస్టెడ్ మోకాలి మార్పిడి స్క్రీనింగ్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ గౌరినేని చైర్మన్ మరియు హెచ్ఓడి–ఆర్థోపెడిక్స్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని మాట్లాడుతూ, ఈ శిబిరం 80 మంది రోగులను ఆకర్షించిందని, 50 మందికి పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అభ్యర్థులుగా గుర్తించామని వెల్లడించారు. రోబోటిక్ సహాయంతో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీల ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం, తిరుపతి మరియు చుట్టుపక్కల కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలు మరియు చెన్నై ప్రజలకు అధునాతన ఆర్థోపెడిక్ కేర్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యం. రోబోటిక్ డే వేడుకల్లో భాగంగా, అమరా హాస్పిటల్ కేవలం ?2,50,000 ధరతో ప్రత్యేక రోబోటిక్ మోకాలి మార్పిడి ప్యాకేజీని ప్రవేశపెట్టారని తెలుపుతూ దాని వివరాలని తెలుపారు.

ప్రీమియం స్ట్రైకర్ ఇంప్లాంట్‌లతో రోబోటిక్ ఆర్మ్–అసిస్టెడ్ సర్జరీ

అన్ని అవసరమైన మందులు

భాగస్వామ్య గదిలో 2–రోజుల బస



నిపుణులైన ఆర్థోపెడిక్ సర్జన్లతో ఉచిత సంప్రదింపులు

నివేదికలతో ఉచిత ఎక్స్–రే

అన్ని ఇతర పరిశోధనలపై 50% తగ్గింపని తెలిపారు. ఈ శిబిరానికి ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుల బృందం నాయకత్వం వహించింది, వీటిలో:

డాక్టర్ ప్రసాద్ గౌరినేని, ఎం. డీ, ఎం ఎస్ (ఆర్తో), అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జన్స్ ఫెలో

చైర్మన్ మరియు హెచ్ ఓ డీ – ఆర్థోపెడిక్స్, అమరా హాస్పిటల్, యువ్ ఎస్ –ఆధారిత హిప్ ఆర్థ్రోస్కోపీ మరియు ఆస్టియోటమీ స్పెషలిస్ట్ అమరా హిప్ ప్రిజర్వేషన్ సెంటర్ హెడ్‌డాక్టర్ ఎస్.రవి కుమార్, ఎంబీబీఎస్, డీఎన్ బీ, (ఆర్థోపెడిక్స్)జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలో ఫెలోషిప్ (ఐ ఓ ఆర్, ఇటలీ)కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ విజిటింగ్ సర్జన్లు చేర్చబడ్డారు:

? డాక్టర్ పీ.ఎస్ అశోక్ కుమార్, ఎం ఎస్ (ఆర్తో)సీనియర్ కన్సల్టెంట్ %–%ఆర్థోపెడిక్స్, ఏషియన్ జాయింట్ రీకన్‌స్ట్రక్షన్ ఇన్‌స్టిట్యూట్, సిమ్స్ హాస్పిటల్

? డా. కె. కృష్ణయ్య, ఎం ఎస్ ఆర్థో (ఉస్మానియా), ఎఫ్ ఆర్ సీ ఎస్ (టీ ఆర్ మరియు ఆర్తో) లోయర్ లింబ్ ఆర్థ్రోప్లాస్టీ, వార్విక్, యూ కే లో ఫెలోషిప్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్. స్థోమతతో పాటు అంతర్జాతీయ సర్జికల్ ఎక్సలెన్స్ ప్రమాణాలను మిళితం చేస్తూ అత్యాధునిక రోబోటిక్ ఆర్థోపెడిక్ కేర్‌ను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో ఈ చొరవ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. మరిన్ని వివరాలు మరియు అపాయింట్‌మెంట్ల కోసం అమరా హాస్పిటల్ కి సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్





## కన్నుల పండుగగా భీమవరంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ వేడుక

### ముఖ్య అతిథులుగా మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి

### మారి టైం బోర్డ్ చైర్మన్ సత్య, టిడిపి జిల్లా అధ్యక్షుడు సలగల, మాజీ ఎమ్మెల్యే గరటయ్య

ఇంకొల్లు స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:

తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ అని, దేశ చరిత్రలో 43 ఏళ్లు లక్షలాదిమంది కార్యకర్తలతో చెక్కుచెదరని ఏకైక పార్టీ తెలుగుదేశమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లు అన్నారు. సోమవారం ఇంకొల్లు మండలం భీమవరంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు అండగా నిలిచారని వారు పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పార్టీ ఆవిర్భావంతో దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా అద్భుత రికార్డు సృష్టించిందన్నారు. అప్పటి పాలకులు ప్రజల హక్కులను హరిస్తున్న సమయంలో ప్రజల పక్షాన ఎన్టీఆర్ ప్రజల గొంతుకుగా తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు అండగా నిలిచారన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అనుక్షణం అండగా నిలుస్తూ ప్రజాసేవ అభివృద్ధి ని కొనసాగిస్తూ కోట్లాదిమంది కార్యకర్తలతో చెక్కుచెదరని పార్టీగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా అరుదైన అద్భుతమైన రోజుగా వర్ణించారు.భారతదేశానికి స్వేచ్ఛ సమానత్వం ఉండాలని పరితపించిన అంబేద్కర్ జయంతి రోజున ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అంబేద్కర్ అడుగుజాడల్లో నిలిచిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. సమాజంలో అసమానతలు తొలగించాలని స్వేచ్ఛ సమానత్వం అందించాలని రాజ్యాంగాన్ని అద్భుత రీతిలో రూపొందించారన్నారు. వ్యాప్తంగా మేధావులను సమీకరించి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ శాఖకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు విశేషకృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. నియోజకవర్గంలో తీర ప్రాంతం, అనేక ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన స్తంభాలు వైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని నియోజకవర్గంలో విద్యుత్ పునరుద్ధీకరణకు కృషి చేయాలని మంత్రి రవికుమార్ను కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, పోద వీరయ్య రంగయ్య, శ్రీహరి, శంషుద్దీన్, తాటి నాగేశ్వరరావు, కరి సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, చిరంజీవి మండవ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







## 100 మందికి అన్నదానం చేసిన కస్తూరయ్య

### తాహసిల్దార్ సన్మానించిన గాలి.మురళి నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ దళిత నాయకులు కొన్నలి రమేష్

స్వర్ణ సాగరం– శ్రీకాళహస్తి

అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు తొట్టంబేడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహానికి తాహసిల్దార్ మధుసూదన్ రావు చేతుల మీద గజ మాలలు వేసి అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ సృష్టికర్త గురించి కొనియాడారు. గాలి చలపతి నాయుడు ఆదేశాల మేరకు అంబేద్కర్ జన్మదిన వేడుకలను కానీ విని ఎరగని రీతిలో మండల కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం దళిత నాయకుడు టిడిపి యువత కస్తూరయ్య, ఉదయ్ కుమార్, సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వంద మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరదాచారి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన జయంతి సందర్భంగా బడుగు బలహీన వర్గాలకు నేనున్నానంటూ వారికి చట్టాలను నేర్పించిన దేవుడు జన్మదిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, దళిత నాయకులు నెత్తం.హరిబాబు, టిడిపి సోషల్ మీడియా కన్వీనర్ కోట.చంద్రశేఖర్, కారాకొల్లు రమేష్ ,కొన్నలి.రమేష్,టిడిపి మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మండలాధికారులు సురేంద్రనాథ్,రవి,మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# భారత భాగ్య విధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..

### బుచ్చిలో భారీ ర్యాలీ..

### దళిత రాష్ట్ర నాయకులు భీమ తాటి వెంకటరమణయ్య

### మహిళలకు హక్కులు ఇచ్చిన అంబేద్కర్

### మహిళా నేత బట్టా ప్రవల్లిక

**కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 14:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక గొప్ప సంఘ సంస్కర్త, న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయ నాయకుడు మరియు భారత రాజ్యాంగ నిర్మాత. ఆయన గొప్పతనం అనేక అంశాలలో కనిపిస్తుందని బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు భీమతాటి వెంకటరమణయ్య తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం లో రాజ్యాంగ సెల్ఫీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని సోమవారం భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా భీమతాటి వెంకట రమణయ్య మాట్లాడుతూ అంటరానితనంపై పోరాటం: అంబేద్కర్ జీవితాంతం అంటరానితనం అనే సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా పోరాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది. వారి సమానత్వం, గౌరవం కోసం ఆయన నిరంతరం శ్రమించారు.

లి భారత రాజ్యాంగ నిర్మాత: స్వతంత్ర భారతదేశానికి ఒక సమగ్రమైన మరియు ఆధునిక రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. ఆయన రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు వంటి అంశాలు దేశంలోని ప్రతి పౌరుడికి న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వాన్ని అందిస్తున్నాయి.

లి విద్యావేత్త: అంబేద్కర్ ఒక గొప్ప విద్యావేత్త. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఉన్నత విద్యను అభ్యసించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రఖ్యాత విద్యా సంస్థల్లో చదివారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురావచ్చని ఆయన బలంగా నమ్మారు. లి మహిళా హక్కుల కోసం కృషి: అంబేద్కర్ మహిళల హక్కుల కోసం కూడా పోరాడారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తిలో సమాన వాటా, విడాకుల హక్కు వంటి చట్టాలు తీసుకురావడానికి ఆయన ఎంతో కృషి చేశారని దళిత మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక తెలిపారు . మహిళలు సమాజంలో సమాన గౌరవం పొందాలని ఆయన ఆకాంక్షించారు. లి బలహీన వర్గాల కోసం చట్టాలు: ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక నిబంధనల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర బలహీన వర్గాల వారికి విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు కల్పించారు. ఇది వారి సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడింది. లి ఆర్థిక మరియు సామాజిక ఆలోచనలు: అంబేద్కర్ కేవలం రాజకీయ నాయకుడే కాకుండా గొప్ప ఆర్థిక మరియు సామాజిక ఆలోచనాపరుడు కూడా. ఆయన కార్మిక హక్కులు, వ్యవసాయ విధానాలు, ఆర్థిక సమానత్వం గురించి అనేక విలువైన సూచనలు చేశారు.



లి స్ఫూర్తి ప్రదాత: అంబేద్కర్ తన జీవితం ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారు. ఆయన పట్టుదల, జ్ఞానం, పోరాట స్ఫూర్తి నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

సంక్షిప్తంగా చెప్పాలంటే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక గొప్ప మానవతావాది, సంఘ సంస్కర్త మరియు దేశానికి వెలుగు చూపిన మహనీయుడు. ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు సమాజంలో కొంతైనా సమానత్వం మరియు న్యాయం నెలకొన్నాయి. ఆయన గొప్పతనం తరతరాలకు గుర్తుండిపోతుంది. బుచ్చిలో పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో మోర్ల భరత్ కుమార్, కౌన్సిలర్లు మోర్ల జయంతి, అనంతమ్మ, దళిత నాయకులు బట్టా విల్సన్, బట్టా ప్రవల్లిక, మధు, అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత 134 వ జయంతి వేడుకలు

**స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 14 :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సూళ్లూరుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు.భారత రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పిస్తూ, అయన విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటాచలపతి మాట్లాడుతూ ఆయన గొప్పతనాన్ని చాటారు తల్లిదండ్రులు ఈ వివాహాన్ని ఏర్పాటు చేశారు.ఆ తర్వాత ఎల్ఫిన్‌స్టోన్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు.గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక బరోడా ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. తదుపరి చదువుల కోసం లండన్ వెళ్లారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించడానికి గ్రేస్ ఇన్‌లో చేరారు.లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీని పూర్తి చేశారు.జర్మనీలోని బాన్ యూనివర్సిటీలో కొంతకాలం చదువుకున్నారు.అనంతరం 1924లో ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చిన తరువాత అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఒక సంఘాన్ని ప్రారంభించారు. దీనికి సర్ చిమన్‌లాల్ సెతల్వాడ్ అధ్యక్షుడిగా, డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఉన్నారు. విద్యను వ్యాప్తి చేయడం,ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం,అణగారిన వర్గాల వివక్షను దూరం చేయడం ఈ సంఘం ప్రధాన లక్ష్యాలుగా ఉండేవి. ఈ నేపథ్యంలోనే అణగారిన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి బహిష్కృత్ భారత్ వార్తాపత్రిక 1927



ఏప్రిల్ 3న ప్రారంభించారు.ఆ తర్వాత 1928లో బొంబాయిలోని ప్రభుత్వ న్యాయ కాలేజీలో ప్రొఫెసర్‌గా చేరారు 1935న జూన్ 1వ తేదీన అదే కాలేజీకి ప్రిన్సిపాల్‌గా పనిచేసి 1938లో రాజీనామా చేసే వరకు అదే పదవిలో కొనసాగారు. 1936లో ఇండిపెండెంట్ లేబర్ రాజకీయ పార్టీని స్థాపించారు. ‘ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్’ అనే పుస్తకంలో అంబేద్కర్ హిందూ మత పెద్దలను, కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించారు. వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కార్మిక శాఖ మంత్రిగా కూడా ఆయన పనిచేశారు.స్వాతంత్ర్యం అనంతరం 1947లో దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తొలి మంత్రివర్గంలో న్యాయ శాఖ మంత్రిగా నియమితులయ్యారు.స్వాతంత్ర్యం అనంతరం అంబేద్కర్ కాంగ్రెస్ నేతృత్వంలో మొదటి న్యాయ మంత్రిగా పనిచేశారు.రెండు వారాల తరువాత ఆయన భవిష్యత్ భారత గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా నియమితులయ్యారు.ఆ క్రమంలో ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా నియమితులయ్యారు. డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం, సామాజిక న్యాయం, అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసం పోరాడారు.కానీ 1951లో కశ్మీర్ సమస్య, భారత విదేశాంగ విధానం, హిందూ కోడ్ బిల్లుకు సంబంధించి ప్రధాని నెహ్రూ విధానంతో విభేదాలు వ్యక్తం చేస్తూ మంత్రి పదవికి రాజీనామా చేశారు. అతను అక్టోబర్ 14, 1956న నాగపూర్‌లో జరిగిన ఒక చారిత్రాత్మక కార్యక్రమంలో బౌద్ధమతం స్వీకరించారు. 1948 నుంచి మధుమేహంతో బాధపడుతున్న బాబా సాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6వ తేదీన ఢిల్లీలో నిద్రలోనే మరణించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీ కొలను సునీల్ రెడ్డి,వైస్ డీసీసీ తుమ్మ దేవదానం,లీగల్ సెల్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ తుమ్మ పాల్గొన్నారు. పలువురు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 14**

అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బంగారుపాళ్యం దళితవాడ యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తోరణాలు కట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి బంగారుపాళ్యం మెయిన్ రోడ్ అంబేద్కర్ విగ్రహం నుండి హాస్పిటల్ వరకు అంబేద్కర్ వారసులు భారీ బహిరంగ ప్రదర్శనగా వెళ్లి హాస్పటల్ నందు రోగులకు పండ్లు రొట్టెలు భోజన సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం హరిజనవాడ యువత బంగారుపాలెం మండలంలోని అంబేద్కర్ వారసులు యూత్ రాక్స్ జై భీమ్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు

# జై భారత్ నేషనల్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

**మనుబోలు స్వర్ణ సాగరం ఏప్రిల్ 14**



సర్వేపల్లినియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మనుబోలు మండలం హెడ్ క్వార్టర్ లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారుఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన్ని స్మరించుకోవడం జరిగింది. ఆయన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు గా కొనియాడారు ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆశయ సాధనకై ఎల్లప్పుడు పాటుపడాలని సర్వేపల్లి నియోజకవర్గం నాయకులు మద్దిలేటి శరత్ బాబు జెడి ఫౌండేషన్ సభ్యులు తిరుమలేశ్వర్ రావ్ గారు మరియు వెంకటాచలం మండల నాయకులు రమేష్ ఆయన గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కడివేటి మస్తాన్ జీవీ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి





సర్వరం గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 14**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల ఆశజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్. బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం మహనీయుని విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ ప్రజలకు ఆయన చేసిన సేవలను వివరిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ యువతను కోరారు ఈ కార్యక్రమంలో సాముల వెంకరెడ్డి రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాగిరెడ్డి దొంతగాని మట్టపల్లి పెండెం కోటేష్ బరిగేల బజారమ్మ వీరయ్య మట్టపల్లి కృష్ణ బరిగేల పద్మ ప్రేమిల భీమపంగు వెంకటేశ్వర్లు జై భీమ్ యూత్ సభ్యులు నరసింహ కోటేష్ ల్యాబ్ చంటి రవి రాజేష్ అజయ్ పండు శ్రీకాంత్ స్వామిదాసు నాగరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 14**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహాలక్ష్మి పురం లో నిర్వహించిన జయంతి కార్యక్రమం సందర్భంగావక్తలు పేర్కొన్నారు. మహాలక్ష్మి పురం కూడలిలో దళిత నేతల ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దళిత నాయకులు కైలాసం రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు దాతలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

250 మందికి అన్నదానం జరిపారు. సందర్భంగా వక్తలు బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కైలాసం జయరాజ్ దేవ కిరణ్

డాబా శ్రీనివాసులు ఊటుకూరు శ్రీనివాసులు ఊటుకూరు అవినాష్ చింత సుమన్ ఊటుకూరు ధర్మదేవ్ ఉదయ్ కుమార్ నాగరాజు శ్యాం కుమార్ దయాకర్ రమణ పి దొరబాబు మధుసూదన్ తేలు మేటి చిన్న తదితరులు పాల్గొన్నారు

# రాజధాని నిర్మాణానికి కుంకలమర్రు వాసులు రూ.1,53,100 లక్షల చెక్కును ఎమ్మెల్యే ఏలూరికి అందజేత



**పర్చూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కుంకలమర్రు గ్రామస్తులు మేము సైతం అంటూ ముందుకు వచ్చారు. గ్రామస్తుల సహకారంతో సేకరించిన రూ .1,53, 100ల చెక్కును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కి అందజేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అద్భుత ప్రణాళికలతో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణానికి భూములు అందించారని గుర్తు చేశారు. అద్భుత రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ఎంతో శ్రమ పట్టుదల ముందు చూపుతో చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక అద్భుత రాజధాని నిర్మించాలని తలంపుతో అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కుంకలమర్రు మహిళలు స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణానికి విరాళాలు సేకరించి అందించడం అభినందనీయం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మూడు రాజధానులు పేరుతో రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి ముక్కలు చేయాలని చూశాడని చంద్రబాబు సంకల్పం ముందు జగన్ కుయుక్తులు పనిచేయలేదు అన్నారు. ప్రజలకు మంచి చేయాలని లక్ష్యం,ప్రజా అభివృద్ధిని కాంక్షించే ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి వరం అన్నారు. అమరావతి నిర్మాణానికి ప్రత్యేకంగా ఎన్నారై వైదన సుమంత్ కుమార్ ముందుకు రావడం పట్ల ఎమ్మెల్యే ఏలూరి అభినందించారు. అలాగే అమరావతి నిర్మాణానికి విరాళాలు సేకరించిన మక్కిన శివరామ ప్రసాద్ మక్కిన శ్రీదేవి మాధవి లత పద్మలను ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.

# బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలలో పాల్గొన్న గుడిబండ దళిత నాయకులు



**గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 14**

పెనుగొండ పట్టణం అంబెడ్కర్ సర్కిల్ ఆవరణంలో శుక్రవారం బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం, అస్పృశ్యత పై అలుపెరగని పోరాటం చేసిన సామాజిక విప్లవ యోధుడు,బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మాదిగ జాతి ముద్దు బిడ్డ భారత రత్న అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ శివ రామకృష్ణ పెనుకొండలో ఏర్పాటు ఏర్పాటు చేసిన బహుజన చైతన్య వేదిక బహిరంగ సభకు విచ్చేసి శివ రామకృష్ణకు కృతజ్ఞాతలు తెలియ చేసిన గుడిబండ అంబేద్కర్ యువకులు.ఈ కార్యక్రమంలో గుడిబండ గ్రామానికి చెందిన దళిత నాయకులు రవికుమార్ , నటరాజు, కరిణింగ, ఎల్కె నవీన్ కుమార్,బ్యాంకు ఈరన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



స్వర్ణసాగరం డోర్నకల్ ఏప్రిల్ 14

డోర్నకల్ పట్టణంలోని గాంధీ కూడలిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి మరియు గాంధీ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ జైన్, పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్డిబోయిన శంకర్, సుశీల్ కుమార్ జైన్, సౌడం మహేష్, ఫరీద్, ఏపూరి రమణయ్య ,మున్న, ప్రవీణ్ , తారాచంద్, నాని, రము, నంద , తదితరులు ఉన్నారుల

# సిపిఎంఆధ్వర్యంలోరాజ్యాంగ నిర్మాత బీఆర్ జయంతి



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 14

మండలంలో ఇసుక పాలెం పేడూరు గ్రామాలలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మండల కమిటీ సభ్యులు మాచర్ల రాధయ్య కుమార్తె సరిత జ్ఞాపకార్థం మంచినీళ్ల చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు బండి శౌరీ ఇనమాల కొండయ్య మోచర్ల రాధయ్య కందిపాటి రమణమ్మ బొచ్చు వెంకటసుబ్బయ్య జానకి తదితరులు పాల్గొన్నారు నరుకూరు సెంటరులో బిఆర్ అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించిన సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు జయమ్మ పోలమ్మ తులశమ్మ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాశిన పశురామయ్య ఆరణి గోపి,గణేష్, వెంకట శేషయ్య, దయాకర్,బాబు,రవి అన్నం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఆర్టీసీ సేవలు అద్వితీయం

## సత్యవేడు - బెంగుళూరు కొత్త బస్సు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

సత్యవేడు స్వర్ణ సాగరం ఏప్రిల్ 14





ప్రజలు తాము కోరుకున్న గమ్యస్థానానికి సకాలంలో చేరవేయడంలో ఆర్టీసీ సేవలు అద్వితీయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా సత్యవేడు – బెంగళూరు కు కేటాయించిన నూతన బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల పల్లెలకు ఆర్టీసీ సేవలను విస్తరించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారికే దక్కుతుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీని మరింతగా విస్తరించి ప్రజలకు చేరువయ్యే విధంగా రోడ్డు రవాణా సంస్థను తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు.ఈ సందర్భంగా మరికొన్ని ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను విస్తరించాల్సి ఉంటుందని డిపో మేనేజర్ ను ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే సమర్పించారు. అనంతరం నూతన బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంతోపాటు అందులో ఎక్కి ఎమ్మెల్యే ప్రయాణం చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 14



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎం ఎన్ ఆర్ గార్డెన్స్ నందు ఆదివారం రాత్రి వైభవంగా జరిగిన శ్మందడి కల్పన –నాగార్జున రెడ్డి (హుజూర్ నగర్ తహసీల్దార్) పుత్రిక నక్షత్ర మరియు పుత్రుడు నివాన్స్ ల సాంప్రదాయ వస్త్రాలంకరణ (ఓణి మరియు పంచె కట్టు) వేడుకలో తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా,కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జాని, నందిగామ నాగేంద్ర కుమార్, కొత్తపల్లి మధు సూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు.

# సామాజిక అసమానతల నిర్మూలనకు కృషి చేసిన సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## ఘనంగా 134వ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 14





సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టీజేఏ ప్రెస్ క్లబ్ నందు సోమవారం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న ఒక పేద మహర్ కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి తనను విద్యకు ఎంతమంది దూరం చేయాలని ప్రయత్నాలు చేసినా ఉన్నత విద్యతోనే దేన్నైనా సాధించగలమన్న ధైర్యంతో ముందుకు సాగుతూ ప్రపంచంలోనే అత్యున్నత విద్యను అభ్యసించి భారతదేశం పేరు చరిత్రలో లిఖించేలా అత్యున్నత శిఖరాలకు చేర్చిన ఘనుడు అంబేద్కర్ అన్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు తత్వవేత్త, రచయిత, ఆర్థికవేత్త, న్యాయనిపుణుడు,బహుభాషావేత్త, తత్వశాస్త్ర పండితుడు,సంఘ సంస్కర్త, భారతదేశంలో అంటరానితనం,సామాజిక అసమానత నిర్మూలనకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు భారతదేశంలోని దళితులు,వెనుకబడిన తరగతుల దూతగా ప్రజలు ఆయనను బాబాసాహెబ్ అని పిలిచేవారని భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో బాబాసాహెబ్ అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించారని అందుకే ఆయనను రాజ్యాంగ పితామహుడని కూడా పిలుస్తారన్నారు.బాబాసాహెబ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు షేక్ నవాబ్ జానీ, నందిగామ నాగేంద్ర కుమార్,కొత్తపల్లి మధుసూదన్,కొల్లోజు నాగేంద్ర చారి,కొత్తపల్లి కుమార్ మరియు మ్యారేజ్ బ్యూరో షేక్ మజీద్ పాల్గొన్నారు.

# వేన్నారం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 14

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జయంతి వేడుకలు డోర్నకల్ మండలం వెన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు మందుల హుస్సేన్ , బోల్లికొండ అంజయ్య , సైదులు , కొత్తపెల్లి కొరివిరి, పల్లె వీరన్న, పల్లె అంజయ్య, కొత్తపల్లి నల్లనయ్య, పల్లె ఉప్పలయ్య, పల్లె కనకయ్య, పల్లె ముత్తయ్య, బోల్లి కొండ రమేష్, కొత్తపల్లి రామకృష్ణ , శెట్టి వెంకన్న, కొప్పుల రంజాన్, తదితరులు ఉన్నారు,

# 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు వేట పోలీస్ స్టేషన్లో



స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 14 :

అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల సందర్భంగా సూళ్లూరుపేట పోలీసులు మహనీయుని భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు.సిఐ మురళీకృష్ణ సూళ్లూరుపేట మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకై ఆయన సిద్ధాంతాలను మరియు చట్టాలను అమలుపరిచిన మహనీయుడు అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బ్రహ్మనాయుడు,సూళ్లూరుపేట పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

స్వర్ణ సగరం డోర్నకల్ ఏప్రిల్ 14



రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ,134వ జయంతి వేడుకలను సోమవారం డోర్నకల్ పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిపారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొప్పుల శంకర్, అంబేద్కర్ సేవా సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య, మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి ఆర్ వీరస్వామి, నాయిని వెంకటేశ్వర్లు, విలియమ్స్, రజాలి, గాజుల వేణు,బుట్టి అశోక్, ఉపేందర్, మాతంగి అనిల్, గునుముట్ల రామ్మూర్తి, మాట్ల రాజేష్, శ్రీనివాస్ , గోపి, ఆర్ వి రఘురాం, ప్రవీణ్, నర్సింగరావు, బుట్టి విజయ్, చిలుక మనోజ్, గౌస్ , తదితరులున్నారు

# ప్రజల ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యం



## 9 నెలల్లో రూ4 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు స్వర్ణ సాగరం, ఏప్రిల్ 14:

ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ను పునరుద్ధరించారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన 12 మందికి రూ.9,49,155 లక్షల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధిని సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల పాలనలో పర్చూరు నియోజకవర్గంలో పేదలకు నాలుగు కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశామని ఇది ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల రక్షణ ప్రథమ కర్తవ్యం గా భావిస్తూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామన్నారు.

చెక్కులను ందుకున్న వారు వివరాలు

పూనూరు గ్రామానికి చెందిన, గంధం రాజేంద్ర 109,660 బోడవాడ గ్రామానికి చెందిన, సిరిగిరి లక్ష్మి 43914 మార్టూరు గ్రామానికి చెందిన బేరం రవి 1,77,533, శ్రీరామ్ శేషగిరిరావు 105,000 కోనంకి గ్రామానికి చెందిన, వజ్జా సాహిత్య 20,000 రాజుగారిపాలెం చెందిన, ఉప్పలపాటి విష్ణుమూర్తి రాజు 1,11000 దగ్గుపాడు గ్రామానికి చెందిన, రామకృష్ణ,52,132 స్వర్ణ పాలెం గ్రామానికి కి చెందిన కోట లక్ష్మీకాంతమ్మ,38,000 గంగవరం గ్రామానికి చెందిన, కర్రీ హరిబాబు, 83,692 మూలగనివారిపాలెం గ్రామాని కి చెందిన, రాజు మధుసూదన రెడ్డి 91,258 సోపిరాలకు గ్రామానికి చెందిన, పల్లపోలు వరలక్ష్మి 71084, చినగంజం గ్రామానికి చెందిన, కొనసాం వెంకటరమణమ్మ 45,882.

# నార్త్ రాజుపాలెం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...



కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 14 :

నార్తు రాజు పాలెం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించడం జరిగింది, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాకు రిజర్వేషన్ ప్రకటించడం, ఈరోజు సమాజంలో మేము నిలవగలుగుతున్నాం, ఆయన రచించిన రాజ్యాంగం భారతదేశానికి ఈరోజు ఒక దిక్సూచిగా నడుస్తుంది, అప్పట్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు ఎదుర్కొని చదువుకుని ఈరోజు ఇంత స్థాయికి ఎదగడం జరిగింది, నేటి విద్యార్థులు కూడా చదువుని ఒక ఆదర్శంగా తీసుకొని అందరు కూడా చదువుకొని ఒక ఉన్నత స్థాయికి రావాలని అంబేద్కర్ గారి ఆశయం, ఈరోజు ఆశయాలను సాధిస్తూ ఎందుకు వెళ్లడం జరుగుతుంది, ఏంటి సందర్భంగా ఈరోజు భారీ కేక్ కటింగ్, బాణ సంచా, భారీ ఎత్తున విగ్రహానికి పూల అలంకరణ, సంబరాలు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాటూరు రమేష్ బాబుగారు తువ్వర. ప్రవీణ్ కుమార్ గారు సమత దళ్ జిల్లా అధ్యక్షుడు బండి కిరణ్ కుమార్ గారు, బద్దిపూడి. సుధీర్ గారు మయూరి సిద్ధార్థ గారు, గోళ్ళ. బాబి గారు, జెడ్డా, మహేష్ గారు, ఆర్య విల్సన్ గారు, గంగపట్నం మహేష్ గారు, ఉయ్యాల మధుగారు, కుమార్, తుమ్మలపెంట అవినాష్,సూర్య సునీల్, దానం సుధీర్, తువ్వర. రవితేజ, మరియు అధిక సంఖ్యలో ఎస్సీ సోదరులు పాల్గొన్నారులి

స్వర్ణసాగరం



# బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దీపా అలంకరణలతో ఘనంగా నివాళులర్పించారు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 14

భారతీయ జనతా పార్టీ సత్య వేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల పులివెల్లం లో అధ్యక్షుడు .దిలీప్ రాయల్, మండల ఉపాధ్యక్షుడు, బిగువు నాగేశ్వరావు, అన్వేష్, ముని బాబు. జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు,, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దీపా అలంకరణలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దిలీప్ రాయల్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ , అంబేద్కర్ జయంతిని ఒక్కరోజు ముందు నుంచి ఏప్రిల్ 14 వరకు, అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు, మిఠాయిలు పంచిపెట్టి, అనంతరం అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో రాసిన రాజ్యాంగం గురించి వివరించారు భారత సంవిధానము ప్రస్తావ : భారతదేశ ప్రజలమగు మేము, భారత దేశమును సార్వభౌమ్య సామ్యవాద లౌకిక



ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యముగ నెలకొల్పుటకు ఇందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమును, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన – వీటి స్వాతంత్ర్యమును, అంతస్తులోను, ఆవకాశములోను సమానత్వమును, చేకూర్చుటకుబీ మరియు వారందరిలో వ్యక్తి గౌరమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూరు సౌభ్రాతృత్వమును పెంపొందించుటకు: సత్యనిష్టాపూర్వకముగ తీర్మానించుకొని,ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువదియారవదినమున మా సంవిధాన సభయందు ఇందుమూ లముగ, ఈ సంవి ధామును అంగీకరించి, అధిశాసనము చేసే మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి..

## రాజ్యాంగానికి రక్షణ ఎర్రజెండా



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించేది ఎర్రజెండానేనని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా నేత, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం బిఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితులు, బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని కొనియాడారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని పుల్లయ్య వాపోయారు. అంబేద్కర్ రాజ్యాంగానికి మోడీ విధానాలతో ముప్పు పొంచి ఉందనీ, దాన్ని కాపాడుకోకాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. నాయకులు రెడ్డిపల్లి సురేష్, గంధం మణి, పెనగడం గురవయ్య, రాపూరు సుబ్రమణ్యం, వెంకటేష్, గురునాధం, ఈశ్వరయ్య, అన్వర్ బాషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మండల అధ్యక్షుడు



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 14:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి నందు ఉపాధి హామీ కూలీలు నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు బి ఎమ్ కిషోర్ గౌడ్ రాజ్యాంగంలో అంబేద్కర్ చేసిన కృషిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 14

భారతీయ జనతా పారీ బంగారుపాళ్యం మండల అధ్యక్షులు డి. విగేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక మొగిలి వేంకటగిరి లో వున్నా డాక్టర్ బి. ర్. అంబేద్కర్ విగ్రహానికి పూజ చేసి పూలమాల్లు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జి భానుప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం గొప్ప తనాన్ని ప్రాముఖ్యత ను వివరించారు. అంబేద్కర్ బడుగు భలహీన వర్గాలకే కాకుండా కుల మతాలకి అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకురేలా రాజ్యముగాం రచించారాని కొనియాడారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు హరి ప్రసాద్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి లోక నాదం ఆచారి,మండల కార్య దర్శి జనార్దన్ నాయుడు,మురళి,గోపి ప్రసాద్ రెడ్డి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## స్ఫూర్తిదాయకం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన డిగ్రీలు..




కోవూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 14:

కోవూరులో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఒక ఫ్లెక్సీ అందరి దృష్టిని ఆకర్షించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన విద్యా డిగ్రీలను తెలియజేస్తూ రూపొందించిన ఈ ఫ్లెక్సీ యువతకు స్ఫూర్తినిచ్చేలా ఉంది.“ సింబల్ ఆఫ్ నాలెడ్జ్” అనే స్ఫూర్తిదాయకమైన కొటేషన్‌తో ప్రారంభమైన ఈ ఫ్లెక్సీలో అంబేద్కర్ పొందిన అనేక డిగ్రీలను క్రమపద్ధతిలో పొందుపరిచారు. బి.ఎ., ఎం.ఎ., పి.హెచ్.డి., డి.ఎస్సీ., బారిస్టర్–ఎట్–లా, ఎల్ఎల్.డి., వంటి ఆయన ఉన్నత విద్యా అర్హతలను చూడటానికి ప్రజలు ఆసక్తి చూపారు. అంబేద్కర్ పట్టుదల, విద్యాకాంక్ష ఎంత గొప్పవో ఈ ఫ్లెక్సీ తెలియజేస్తోంది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అంబేద్కర్ కేవలం ఒక దళిత నాయకుడు మాత్రమే కాదని, గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. ఆయన సాధించిన డిగ్రీలు నేటి తరానికి ఆదర్శమని, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడానికి ఆయన జీవితం ఒక ప్రేరణ అని అన్నారు.కోవూరు పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఇలా విద్యా స్ఫూర్తిని నింపేలా జరగడం విశేషం. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, విద్యావంతులు కావాలని ఆకాంక్షిస్తూ యువత ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

## గొల్లచర్ల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 14



డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామ పంచాయితీ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి స్థానిక ఇన్స్పెక్టర్ రాజేష్ ఉత్తర్వుల మేరకు ఎస్సై ఉమా , సోమవారం గొల్లచర్ల గ్రామంలోని ప్రజలు మరియు వ్యాపారస్తులకు సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యతను వివరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు వ్యాపారస్తులు భాగం కావాలని కోరారు .దీనితో స్పందించిన బానోత్ వెంగళరావు, పెండ్యాల హరి, జరుపుల సురేష్, చందు తమ వంతుగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం విరాళం అందించారు. స్థానిక వ్యాపారస్తులు నాయకులు ఉన్నారు.

## బంగారుపాళ్యం లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 14



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సోమవారం బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాస ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా సిఐ కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో గల రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో ప్రవర్తించాలని చిన్నపాటి తప్పిదాలకు చేసిన తప్పులే చేసి శిక్ష ఆరు హులై రౌడీషర్లుగా నమోదు అవుతున్నారని రౌడీషీటర్లు మండలంలో ఎటువంటి తగాదాలకు పోరాదని అలా పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్.ఏఎస్ఐ మల్లప్ప పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గాంధీజీ ఆశ్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 14

మండలంలోని పల్లిపాడు పినాకిని గాంధీజీ ఆశ్రమంలో సోమవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా కమిటీ సభ్యులు గంపల.మంజుల బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భీమ్‌రావ్ అంబేద్కర్. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనంపై అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించాలని నేటి తరం యువత ఆయన నాదర్శవంతంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో ముందుగా కమిటీ సభ్యులు గంపల.మంజుల బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భీమ్‌రావ్ అంబేద్కర్. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనంపై అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమాధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించాలని నేటి తరం యువత ఆయన నాదర్శవంతంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో మాజీ మున్సిపల్ కమిషనర్ ప్రస్తుత నాగలాపురం ఎంపీడీవో.... బాలాజీ నాయక్



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లను తమ కుటుంబ సమేతంగా దర్శించుకున్న శ్రీకాళహస్తి పూర్వపు మున్సిపల్ కమిషనర్ –బి. బాలాజీ నాయక్ ప్రస్తుత నాగలాపురం మండల ఎంపీడీవో గా పనిచేస్తున్నారు. ఆయనకు దేవస్థానం సిబ్బంది దగ్గరుండి ప్రత్యేక దర్శనం జరిపించి, తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. తదనంతరము వేద పండితులతో ఆశీర్వాదం నిర్వహించారు.

## ఉచిత కంటి అద్దాల పంపిణీ





ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

పట్టణంలోని శ్రీ సుఖ బ్రహ్మాశ్రమం 75వ ఆశ్రమ వార్షికోత్సవంలో కార్యక్రమంలో శ్రీ సుఖ బ్రహ్మ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి వారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విచ్చేశారు. విద్యా ప్రకాశానందగిరి స్వాములు వారి 27వ పుణ్యారాధన 11వ జన్మదినోత్సవం సందర్భంగా కంటి ఆసుపత్రి వార్షికోత్సవంలో త్రినేత్ర వైద్యాలయం భాగంగా నాలుగవ రోజు ఆపరేషన్ చేసుకున్న వారికి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలను కొద్ది మందికి అందజేశారు. ఆపరేషన్ 40 రోజులైన వారికి ఉచిత కంటి అద్దాలను 15 మందికి అందజేశారు. భక్తకన్నప్ప కంటి ఆసుపత్రి ట్రస్ట్ కోశాధికారి బాల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అద్దాలను అందజేశారు. బ్రోచర్లను అభివృద్ధి చేసిన ప్రారంభం

శ్రీకాళహస్తి పట్టణంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శాసనసభ్యులు అయిన తర్వాత పట్టణంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూప నందగిరి స్వామి వారి చేతుల మీదుగా శాసనసభ్యులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి డాక్టర్ల అరుణ కుమార్, వెంకటరత్నం, డాక్టర్ లక్ష్మీనారాయణ, సిబ్బందికి, జై భారత్ హాస్పిటల్ డాక్టర్ల గురు ప్రసాద్ గుర్రం సుధాకర్ లను ఘనంగా సన్మానించారు.

# వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 14

పూతలపట్టు నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న కుల వివక్షతపై, అంటరానితనంపై పోరాడిన ధీరోదాత్తుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి,భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ అని అలాంటి మహానుభావునికి జయంతి వేడుకలు చేసుకోవడం సంతోష కరమని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ సభ్యురాలు లలిత కుమారి,రాష్ట్ర పాల ఏకరి సంఘం అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా, మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రా రెడ్డి,ఎంపిపి అమరావతి, వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్,జిల్లా ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు ఫిరోజ్ అహమద్, థామస్,ఉప సర్పంచ్ కామరాజు,జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, గోవిందస్వామి,

మాజీ రాష్ట్ర వడ్డేర కార్పోరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్,రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి,అరుణామల్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, యువత అధ్యక్షులు గజేంద్ర, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ విజయ్ కుమార్,అశోక్,మహేంద్ర, దీష్,ముబారక్,జగదీష్,కిరణ్,కుమారస్వామి,గోవిందన్,షాకీర్,ఖాదర్,బాబు రెడ్డి, అనంద రెడ్డి,బాలాజీ మండల వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్




ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 14:

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.సోమవారం కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ నందు ఉన్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891జన్మించారు."బాబాసాహెబ్"అని ప్రసిద్ధి పొందారు. మన భారతదేశంలో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు. మన దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై పూర్తి స్థాయిలో అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని కోరారు.అలాగే ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్థాయిలో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెల్సుకోవడం వల్ల తప్పు ఏదో,మంచి ఏదో తెలుస్తుందని తప్పులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెల్సుకోవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందని తెలిపారు. మన రాజ్యాంగ గ్రంథంలోని అన్ని విషయాలు తెల్సుకొని దేశాన్ని ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు ఫిరోజ్ ఫయాజ్ బాల టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,

రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి.

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 14

వైకాపా టిడిపి కూటమి దొందూ దొందే అని,రాష్ట్రానికి రాహు కేతువులు గా దాపురించాయి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.సోమవారం కనిగిరి బంగ్లాలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు.రాష్ట్ర పరిస్థితి పెనం మీదనుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు.వైకాపా రాష్ట్రాన్ని అప్పుల,అరాచక,ఆటవిక,మద్య,జూద, డ్రగ్,గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గాచేసిందన్నారు.కూటమి పాలన అంతకంటే అధ్వాన్నంగా తయారైంది.మండలానికి నాల్గు మద్యం షాపులు,నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయింది.పాఠశాలల్లో కూడా డ్రగ్స్,గంజాయి ప్రవేశించాయి.వైకాపా కంటే ఎక్కువ గా అప్పులు చేస్తోంది.ప్రజల పై రు 15485 కోట్ల అదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపింది.నిరుద్యోగ భృతి ,తల్లికి వందనం,అన్నదాత సుఖీ భవ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిది అమలు కాలేదు.వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం.

వక్ఫ్ బోర్డు ముస్లిం లకు సంబంధించిన బోర్డు.ఇందులో ముస్లిం లు కానివారిని నియమించడం అన్యాయం.

వక్ఫ్ బోర్డుకు దానం చేయాలంటే 5 సంవత్సరాలు ఇస్లాం ఆచరించి వుండాలనడం విడ్డూరం అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త దేవరపల్లి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి, వేల్పుల రాజశేఖర్, సంఘటి మల్లికార్జున రెడ్డి, హనుమంతునిపాడు మండలం అధ్యక్షులు బలసాని




కోటేశ్వరరావు, తిరుపతి రెడ్డి మరియు కడప కాంగ్రెస్ అమర్, ఉత్తన్న, ఐచర్ రమణ, నాగరాజు అశోక్ రెడ్డి

# కాలుష్య కోరల్లో పేట ప్రజలు









## జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు అవస్థలు?.

## డంపింగ్ యార్డ్ నుండి వెదజల్లే దుర్గంధపు కాలుష్యంతో పట్టణ ప్రజలు ఉక్కిరిబిక్కిరి.

## డంపింగ్ యార్డ్ ను తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మున్సిపల్ సమావేశంలో వెల్లడించిన అధికారులు

## ఆదమరిచారా?.

స్వర్ణ సాగరం, సూళ్లూరుపేట, ఏప్రిల్ 14 : శరవేగంగా అభివృద్ధి చెందుతూ నగరాలకు ధీటుగా సాటిలైట్ టౌన్ అందంగా రూపుదిద్దుకుంటూ ముస్తాబ్ అవుతున్న సూళ్లూరుపేట పట్టణంలో పురపాలక చెత్త నిల్వ కేంద్రంలో చిన్నపాటి మంటలు చాలా రేగిన జాతీయ రహదారిను తెల్లటి కాలుష్య పొగ రోడ్డును కమ్మేస్తుంది. సరిగ్గా ఇలాంటి సంఘటనే మంగళవారం నాడు చోటు చేసుకుంది.డంపింగ్ యార్డ్లో భారీగా మంటలు చెలరేకడంతో ప్రజలు భయాందోళనకు గురై స్థానిక అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందజేశారు,ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో శ్రీహరికోట అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ పట్టణమంతా కాలుష్య పొగతో కమ్మేసింది.పురపాలక సిబ్బంది ప్రతినిత్యం తడి పొడి చెత్తను సేకరిస్తూ డంపింగ్ యార్డ్కు తరలిస్తుంటారు.వేసవి కాలంలో తడి పొడి చెత్త భగభగ మండే సూర్య భానుడు ప్రతాపానికి ఒక్కసారిగా డంపింగ్ యార్డ్ లో మంటలు చెలరేగాయి దీంతో సేకరించిన వేస్టేజ్ మరియు ప్లాస్టిక్ ద్వారా ఏర్పడే నల్లటి కాలుష్యం పోగ పట్టణాన్ని కమ్మేసింది.జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాదారులు పరిసర ప్రాంతాల వట్రపాలెం ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.చెత్త నిల్వ కేంద్రం పట్టణ శివారులో ఉన్నప్పటికీ నానాటికి పేట పట్టణ ప్రజల సంఖ్య పెరుగుతుంది,పట్టణం విస్తరిస్తుండడంతో పట్టణంలోని కాళంగి నది ఒడ్డుకి చేరిన ఈ పురపాలక చెత్త సేకరణ కేంద్రంలో నిలువ చేసే వ్యర్థాలు నుండి ఏర్పడే కాలుష్యం చెడు రసాయనాలు కాళంగి నదిలో కలుషితమవుతుంది కాలుష్య పగలు చెడు వ్యర్థాల పొగ పిలుస్తుండడంతో పట్టణ ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు జ్యోతి అనారోగ్యాల బారిన పడుతున్నారని పలుమార్లు స్థానికులు పురపాలక అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదని పట్టణవాసులు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 14

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం డోర్నకల్ చేరుకుంది . ఈ యాత్రలో విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు ,ఈ సందర్భంగా చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల స్థలము మరియు 25 వేల పెన్షన్ ఇస్తానని చెప్పిన



మాటలను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడమైనది ఏప్రిల్ 21 వ తారీఖున జరగబోవు ప్లీనరీ సమావేశము సీతాఫల్మండ్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరడమైనది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ చైర్మన్ నందగిరి రజనీకాంత్ అడ్వకేట్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి కృష్ణమూర్తి ,జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రామారావు , జిల్లా నియోజకవర్గ కన్వీనర్ బోడ రమేష్ , మైనార్టీ జిల్లా కన్వీనర్ డోర్నకల్ మండల ప్రెసిడెంట్ అజ్మీర పర్శ నాయక్ ,డోర్నకల్ మైనార్టీ మండల్ అధ్యక్షుడు ఎస్.కె గౌస్ , నియోజకవర్గ కార్యదర్శి మేడి రాజేష్ ,డోర్నకల్ పట్టణ అధ్యక్షుడు మామిడి నాగరాజ్ ,పట్టణ ఉపాధ్యక్షుడు గుడిమల్ల రవి , డోర్నకల్ మండల ప్రధాన కార్యదర్శి పీర్ల సురేష్ బాబు ,దుబ్బతండ మాజీ సర్పంచ్ లెనిన్ కుమార్ , ప్రవీణ్ బాబు, రషీద్ ,ప్రేమ్, జడ్సన్ శ్యాం ,గుంటి కొమరెల్లి ,మాతంగి అనిల్ ,ప్రశాంత్ ,కుంభ నాని యాదవ్ ,వీరస్వామి ,రెడ్డబోయిన శంకర్, మేకపోతుల వెంకన్న, తదితరులు ఉన్నారు